18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
శనివారం | 05 అక్టోబర్ 2024 | పేజీలు 12

## జిల్లా దార్శనిక పత్ర ప్రణాళిక
# రూపకల్పన చేపడతాం

ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా జిల్లా విజన్ ప్లాన్ రూపకల్పన

అభివృద్ధి సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి




అనంతపురం మేజర్ న్యూస్:

నిపుణులు, మేధావుల సూచనలు, సలహాలతో జిల్లా దార్శనిక పత్ర ప్రణాళిక రూపకల్పన చేపడతామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో శుక్రవారం ఉదయం జిల్లా విజన్ ప్లాన్ ప్రణాళిక రూపకల్పనపై జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, మేధావులు, ఎన్జీవోలు, రైతు సంఘ నాయకులు, రైతులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు

మిగతా 3లో

## అనంత అర్బన్‌లో

విచ్చల విడిగా పలుచోట్ల అనధికారిక కట్టడాలు

# నో ప్లానింగ్!

- పలు అక్రమ నిర్మాణాల్లో నేతల పేరుతో మొదలైన "మేతలు"
- చర్యలకు ప్లానింగ్ ఉన్నతాధికారులు మీనమేషాలు
- యథేచ్ఛగా ప్రభుత్వ ఖజానాకు రూ. కోట్ల లోనే గండి
- పాత అధికారులే వారధిగా అవినీతి పునరావృతం
- ఏసీబీ, విజిలెన్స్ ను కాంప్రమైజ్ చేసినట్లుగా గాండ్రింపులు


నగర పాలక నుండి ఎలాంటి అనుమతి లేకుండా మన రాంనగర్ నీరు ప్రగతి వనం ఎదురుగా ఓ భారీ భవంతి నిర్మాణం ఇలా...

అనంతపురం అర్బన్‌లో టౌన్ ప్లానింగ్ వ్యవస్థ పూర్తిగా గాడి తప్పుతోంది. ఇష్టం వచ్చినట్లుగా ఎవరికి వారు యథేచ్ఛగా అనధికారిక కట్టడాల వద్ద అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని తెలిసింది. ఫలితం ప్రభుత్వానికి ఖాళీ జాగా పన్ను, బిల్డింగ్ అనుమతులకు సంబంధించిన 14%, ఇతరత్రా పన్నులు చెల్లించకుండానే కొందరు పాలకులు అధికారులకు మమ అనిపించి భవన యాజమానులు నిర్మాణాలు సాగిస్తున్నారన్న విషయం ఇక్కడ రహస్యమేమీ కాదు. ఇదిలా ఉంటే మరికొందరు ముఖ్య నేతల మాటున ఈ అనధికారిక కట్టడాల వద్ద మేతలు కూడా ప్రారంభించారని తెలిసింది. అయితే ప్రజల్లో మంచి గుర్తింపు ఉన్న విజిలెన్స్ ఏసీబీ శాఖలను కూడా అటువైపు చూడకుండా కాంప్రమైజ్ చేసినట్లుగా ఇక్కడి కొందరు అధికారులు గాండ్రింపులు మొదలు పెట్టడంపై సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

■ అనంతపురం, మేజర్ న్యూస్


కొవ్వూర్ నగర్ ప్రధాన రోడ్డును ఆక్రమించి, రవి పెట్రోల్ బంక్ పక్కనే ఎలాంటి ట్యాక్స్ చెల్లించకుండా ఓ భారీ కళ్యాణమండపం నిర్మాణం ఇలా

### 100 రోజుల్లో 100కు పైగా అనధికారిక కట్టడాలు..

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే అనంత అర్బన్ లో 100కు పైగా అనధికారిక కట్టడాలను ప్రోత్సహించి అనంత నగరాన్ని అంధకారంలోకి నెట్టి వేస్తున్నారన్న ఆందోళన అనంత ప్రజానీకంలో మొదలైంది. మచ్చుకు అనంత నగర నడిబొడ్డున నిర్మితమవుతున్న ఆ భవంతులను పరిశీలిస్తే..

04

## మా కొద్దు బాబోయ్ ఈ
# దాక్షాయని!

- పనిచేసిన చోటల్లా చెడ్డ పేరే..
- మరికొన్నిచోట్ల ముందుగానే ఆమెకు రామ్ రామ్
- అనంతలోను గత ఐఏఎస్ మున్సిపల్ కమిషనర్ ప్రభుత్వానికి లేఖ
- ఆ అధికారిణి చేసిన బిల్లులపై సర్వత్రా విమర్శలు
- విజిలెన్స్ నిఘా పెడితే అంతే సంగతి

04



## నంది వాహనంపై మహేశ్వరి దేవి

అనంతపురం విద్య మేజర్ న్యూస్



అనంతపురం మొదటి రోడ్డు శ్రీ కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయంలో అమ్మవారు భక్తులకు నయన మనోహర రూపంలో దర్శన భాగ్యం కల్పించారు. దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా రెండవ రోజు శుక్రవారం అమ్మవారు నంది వాహనంపై మహేశ్వరి దేవి అలంకరణలో కనిపించారు. ప్రత్యేక పూజలు మహా మంగళ హారతి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను వితరణ గావించారు.

## ఫిట్ లెస్ వాహనాలే అధికం

ఆపద సమయంలో ఆదుకునేందుకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 108 వాహనాలను ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రారంభించారు. ఆయన మరణం తరువాత ఆయా ప్రభుత్వాలు వాటిని కొనసాగిస్తూ పెద్ద ఎత్తున చొరవ చూపాయి. గత ప్రభుత్వ హయాంలో 108 వాహనాల స్థితిగతులను పూర్తిగా మార్చివేసి కొత్త వాహనాలను ఆచరణలోకి తెచ్చారు.

# CALL 108కి మాయ రోగం!




### పట్టించుకోని మేనేజర్

గంటల తరబడి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఆగిపోయిన వైనం

### ప్రమాదం జరిగితే ఇక అంతే సంగతులు

జిల్లా ఉన్నతాధికారులు ఓ చూపు చూడండి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :

కానీ ప్రస్తుత ప్రభుత్వం పాలకుల నిర్లక్ష్యం అధికారుల అలసత్వం ప్రజల ప్రాణాల పైకి తీసుకువస్తుంది. వాహన స్థితిగతులను పట్టించుకునే నాథుడే లేకపోవడంతో ఎటు చూసినా ప్రమాదాలకు నిలయం, రోగులు తమ గమ్య స్థానానికి చేరాలంటే వారే దగ్గరుండి దొబ్బుకొని ప్రారంభించుకోవాల్సిన దౌర్భాగ్య పరిస్థితి ఉమ్మడి అనంతపురం జిల్లాలో నెలకొంది. జిల్లాకు కనీసం మేనేజర్ కూడా లేకపోవడం తో మరింత దుర్భరంగా పరిస్థితి మారిందంటూ తీవ్ర స్థాయిలో ఉద్యోగులే విమర్శించుకుంటున్న ఘటనలు పెద్ద ఎత్తున చోటుచేసుకుంటున్నాయి.

### ఫిట్ లెస్ వాహనాలు

ఉమ్మడి అనంతపురం జిల్లాలో 60కి పైగా 108 వాహనాలు అందుబాటులో ఉన్నాయి.

మిగతా 05

## శనగ విత్తనాల కోసం రైతులు ఆర్బికేలో దరఖాస్తు చేసుకోండి

### -ఏడి చెంగల్ రాయుడు

**తాడిపత్రి మేజర్ న్యూస్ :** రబీసీజన్ లో రైతులకు కావాల్సిన శనగ విత్తనాలను రాయితీపై పంపిణీ చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తాడిపత్రి అగ్రికల్చర్ ఏడి చెంగల్ రాయుడు గురువారం తెలిపారు. క్షేత్రస్థాయిలో శనగ పంట సాగుకు ఎన్ని క్వింటాలు అవసరమని సేకరించమన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీలో నల్లరేగడి భూముల్లో వర్షాధారంగా శనగ పంటను రైతుల కు సాగు చేయడానికి శనగ విత్తనాలు పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. తాడిపత్రి, పెద్దపప్పూరు, ఎల్లనూరు, పుట్లూరు మండలాల్లో శనగ పంట సాగు కోసం 8,100 క్వింటాళ్లు శనగ విత్తనాలు క్షేత్రస్థాయిలో పంపిణీ కి మంజూరైనట్లు తెలిపారు. రైతులకు జెజి-11 రకం విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రైతుకు ఒక క్వింట 9,400 ఉండగా 25% రాయితీతో 2,350 సబ్సిడీ పోగా 7,500 చెల్లించాల్సి వస్తుందన్నారు. శనగ విత్తనాలు అవసరమైన రైతులు వారి గ్రామ పరిధిలోని ఆర్బికే కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## చౌక ధాన్యపు డిపో ప్రారంభం



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :**మండల పరిధిలోని రేకలకుంట గ్రామంలో ప్రభుత్వ చౌక ధాన్యపు డిపోను టిడిపి నాయకులు చెక్కా రమణమూర్తి, సాకే రామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కార్డు లబ్ధిదారునికి చౌక ధాన్య డిపో ద్వారా అందే సరుకులను సక్రమంగా అందించి, ప్రజలకు సహకారం అందించి మన్ననలు పొందాలన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక నూతనంగా ఈ డిపోను ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. చౌక ధాన్య డిపో ద్వారా సేవలందించడానికి సహకారం అందించిన స్థానిక ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తాడిపత్రి రూరల్ సబ్ ఇన్‌స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన కె.ధరణి బాబు



**తాడిపత్రి మేజర్ న్యూస్ :** తాడిపత్రి రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ గా కె.ధరణి బాబు శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీలలో భాగంగా తనకల్లు మండలం నుంచి తాడిపత్రి రూరల్ పోలీస్ స్టేషన్ కు బదిలీపై వచ్చారు. గతంలో ఈయన తాడిపత్రి పట్టణ పోలీస్ స్టేషన్ నందు సబ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు.

## పలువురు అధికారులు బాధ్యతల స్వీకరణ





**పామిడి, మేజర్ న్యూస్ :** మండలంలో పలువురు అధికారులు బదిలీ కాగా మరికొం దరు అధికారులు బదిలీపై వచ్చి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. వారిలో ఎం పీడీఓ తేజోష్ట బుక్కరాయసముద్రం నుంచి పామిడికి బదిలీ అయ్యారు. ఈఓఆర్డీ రాజేంద్ర కృష్ణ కుమార్ ముదిగుబ్బ నుంచి పామిడికి బదిలీపై వచ్చారు. పామిడి ఈఓ గోపాల్ కొత్తచెరువు నుంచి బదిలీపై వచ్చారు. ఆయా అధికారుల కు కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. మండల అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని వారు తెలియజేశారు.

## ఉచిత ఇసుక హామీని తక్షణం అమలు చేయాలి : సిపిఎం



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** మండల డిప్యూటీ తహశీల్దారు కు సి పి ఎం మండల కమిటి ఆధ్వర్యంలో ఉచిత ఇసుక హామీని తక్షణం అమలు చేయాలని కోరుతూ మెమొరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు సి.నాగేంద్ర, నెట్టి కంటయ్య , సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో ఇసుక లభించకపోవడం, రేట్లు పెరిగిపోవడం, విచ్చలవిడి అవినీతి వలన ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఏర్పడింది. ఈ సమస్య రాజకీయ సమస్యగా మారి అధికార మార్పిడిలో కీలకమైంది. ఉచితంగా ఇసుక ఇస్తామని హామీ ఇచ్చి తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. వందరోజుల పాలనలో ఇసుక విషయంలో గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి తేడా లేకుండా పోయింది. అనేక చోట్ల ఇసుక లభించడంలేదు. రవాణా చార్జీలు, ఇతరపేర్లు చెప్పి ఇసుక రేట్లను తగ్గించలేదు. కొన్నిచోట్ల మరిత పెరిగాయి. ఇసుక అక్రమ రవాణా కొనసాగుతున్నది. ప్రజాప్రతినిధులు, అధికారపార్టీ నేతలు పలుచోట్ల ఇసుకపై పెత్తనం చేస్తున్నారు. ముఖ్యమంత్రి పదేపదే బహిరంగంగా హెచ్చరిస్తున్నా పరిస్థితిలో మార్పురాలేదు. ఇసుక కొరత, అధికరేట్ల వలన భవన నిర్మాణరంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నది. భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి తగ్గిపోతున్నది. ఇళ్ళ నిర్మాణాలు చేసుకునే చిన్న, మధ్యతరగతి వర్గాలపై అదనపు భారాలు పడుతున్నది. ఇసుక ఆన్లైన్ విధానం ప్రవేశపెడుతున్నామని ప్రభుత్వం ప్రకటించింది. ప్రభుత్వ ప్రకటనలకు, హామీలకు, ఆచరణకు పొంతనలేదు. ధరల్లో తీవ్ర వ్యత్యాసం వుంది. ఉచిత ఇసుక అందరికీ అందించాలని కోరుతున్నాము. అవనీతిని, రాజకీయ జోక్యాన్ని అరికట్టి ఇసుక సమస్యను పరిష్కరించాలి. భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి చూపాలి. నిర్మాణ రంగాన్ని ప్రోత్సహించాలి. భవన నిర్మాణాలు చేసుకునే వారిపై అధిక భారం లేకుండా చూడాలనీ కోరారు.

### పంచాయతీరాజ్ నూతన డీఈఈ సుధాకర్ నాయక్‌ను

## సన్మానించిన తెదేపా సీనియర్ నాయకుడు కళ్యం తిప్పేస్వామి.



**డి. హిరేహాళ్ మేజర్ న్యూస్ :**అనంతపురం జిల్లా రాయ దుర్గం తాలూకా పంచాయతీ రాజ్ నూతన డి ఈ ఈ సుధాకర్ నాయక్ శుక్రవారం అట్టాసంగా బాధ్యతలు నిర్వహించారు. ఈ సందర్భంగా హిరేహాళ్ మండలం కళ్లెం గ్రామానికి చెందిన తెదేపా సీనియర్ నాయకుడు కళ్లెం తిప్పేస్వామి డిఈఈ సుధాకర్ నాయక్, జెఈఈ సుధాకర్ను కలిసి పూలమాలతో ఘనంగా సత్కరించారు. డిఈఈ సుధాకర్ నాయక్ పెనుగొండ నుంచి బదిలీపై రాయదుర్గం కు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పరమేశ్వర, బంక్ పరమేశ్వర, అంజన్ రెడ్డి సచివాలయ సిబ్బంది చంద్రయాదవ్, వంశీకృష్ణ, రామ్ శేఖర్, సునీత,తదితరులు పాల్గొన్నారు.

## లిబర్టీ ఎడ్యుకేషన్ సొసైటి ద్వారా పేద విద్యార్థులకు సేవలు అందించండి

### -లోగో ఆవిష్కరణలో జిల్లా కలెక్టర్ డా.వినోద్‌కుమార్



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** కరువు, పేదరికం అత్యధికంగా ఉన్న అనంతపు రము జిల్లాలో లిబర్టీ ఎడ్యుకే షన్ సొసైటి ద్వారా గ్రామీణ పేద విద్యార్థులందరికి సేవలం దించి ఉన్నత విద్యవంతులుగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ డా.వినోద్‌కుమర్ సొసైటి నిర్వాహకులకు సూచించారు. శుక్రవారం కలెక్టర్ డా.వినోద్ కుమర్ తన కార్యాలయంలో లిబర్టీ ఎడ్యుకేషన్ సొసైటి లోగోను ఆవిష్కరించి ఆ సంస్థ వ్యవస్థాపకులు బండారు కుళ్లాయప్పను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ చదువు ద్వారానే ఉన్నతస్థాయి ఎదగవచ్చునని, ప్రస్తుత సమాజంలో చదువుకు ఉన్న ప్రాధాన్యతను గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు సొసైటి ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సొసైటి వ్యవస్థాపకులు బండారు కుళ్లాయప్ప మాట్లాడుతూ పేద,దనికం తేడా లేకుండా అందరికి విద్య అందించాలనే నినాదంతో లిబర్టీ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ సొసైటిని స్థాపించినట్లు తెలిపారు. చదువులో రాణిస్తున్న పేద విద్యార్థులకు సొసైటి అండగా ఉంటుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటి సభ్యులు నేరమెట్ల ఎల్లన్న, మాజీ సభ్యులు,ఎస్కే తిరుపాలు, ఎస్సీ,ఎస్టీ ఫోరం రాష్ట్ర నాయకులు మీనుగ రామాంజినేయులు, ఎస్సీ,ఎస్టీ పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు హెచ్.లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.




కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు జోన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉద్యమ అధ్యయన తరగతులలో పాల్గొని ప్రసంగిస్తున్న ఏపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనంకి అశోక్ కుమార్. ● అనంతపురం విద్య మేజర్ న్యూస్



## సాఫీగా జరిగిన సర్వసభ్య సమావేశం

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ దాసరి సునీత అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీపీ శాఖల వారీగా అధికారులను సమీక్ష చేస్తూ ముఖ్యంగా త్రాగునీటీ సరఫరా పైన సమస్య చేస్తూ గ్రామాలలో ఎక్కడ నీటి సమస్యలు రాకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచనలు జారీ చేశారు. వైద్యము మరియు ఆరోగ్యము పైన, స్త్రీ-శిశు సంక్షేమం పైన, విద్యుత్ సరఫరా, విద్య, వ్యవసాయము, గృహ-నిర్మాణము, పశుపోషణ, ఉపాధి పథకంలో చేపట్ట బడుతున్న పనుల పైన, గ్రామీణ అభివృద్ధి మరియు పారిశుధ్ధం పైన పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష చేస్తూ ఇది మంచి ప్రభుత్వం పైన గ్రామ స్థాయిలో మంచి కార్యక్రమాలు చేయాలని తెలియజేశారు. ఈ సమావేశమునకు జడ్పిటిసి నీలం భాస్కర్, తహసిల్దార్ పుణ్యవతి, మండల విద్యాధికారి నవీన, పరిపాలనాధికారి, ఎంపిటిసి సభ్యులు/కో-ఆప్టేడ్ సభ్యులు, సర్పంచులు, అన్ని శాఖల మండల స్థాయి అధికారులు, జిల్లా స్థాయి అధికారులు, మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఎర్రగుడి గ్రామానికి చెప్పిన విధంగా పనులు చేయిస్తున్న ఆర్థిక మంత్రి కేశవ్

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని ఎర్రగుడి గ్రామ శివారులో ఉన్న వంక కల్వర్టును తాత్కాలిక మరమ్మత్తుల పనులను టిడిపి నాయకులు రెండు రోజుల నుంచి చేపడుతున్నారు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కల్వర్టు ధ్వంసం అయిందని దీంతో రైతుల పొలాల్లోకి వెళ్ళడానికి ఇబ్బంది పడుతున్న తరుణంలో విషయం తెలుసుకున్న మంత్రి పయ్యావుల కేశవ్ ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని స్థానిక టిడిపి నాయకుడు లక్ష్మీనారాయణకు తెలపడంతో రెండు రోజుల నుంచి కల్వర్టు మరమ్మత్తులను చేపట్టారు అదేవిధంగా ఎన్నికల ప్రచారములో భాగంగా గ్రామానికి వచ్చిన పయ్యావుల కేశవ్ స్థానికంగా శిథిలావస్థకు చేరుకున్న నీటి ట్యాంక్ గురించి తెలుసుకొని , ట్యాంకు పక్కనే అంగన్వాడి కేంద్రం ఉండడం గమనించి ఆర్థికమంత్రిగా పదవి చేపట్టిన తర్వాత గ్రామానికి ఆర్డబ్ల్యూఎస్ (డి ఈ,ఏ ఈ) సిబ్బందిని పంపించి ఆ ట్యాంక్ ని పరిశీలించి అనంతరం పంచాయతీ తీర్మానం తీసుకొని శిథిలావస్థకు చేరుకున్న నీటి ట్యాంకను శుక్రవారం డెమోలే షన్ (పడగొట్టడం) జరిగిందని టిడిపి నాయకులు లక్ష్మీనారాయణ తెలిపారు అదేవిధంగా ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చెప్పిన విధంగా ఎర్రగుడి గ్రామానికి అన్ని పనులు నెరవేరుస్తున్నారని త్వరలో ఇంకా అభివృద్ధి పనులు చేయబడతాడని తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ ధనుంజయ, ఎర్రి స్వామి, మనోహర, ప్రభాకర్, చిరంజీవి, రఘురామ, కోదండ, అశోక్, బోయప్రసాద్, తలారి ఆంజనేయులు, రాజన్న, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా దార్శనిక పత్ర ప్రణాళిక

# రూపకల్పన చేపడతాం

▸▸ మొదటి పేజీ తరువాయి

నాయుడు దూర దృష్టితో విజన్ ఆంధ్ర ఏ2047 తీసుకురావడం జరిగిందన్నారు. జిల్లా అభివృద్ధికి ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ రంగాలకు చెందిన నిపుణులు, మేధావుల భాగస్వామ్యం ఉండాలన్నారు. జిల్లాలోని కీలక రంగాలపైన దృష్టి సారించి జిల్లా అభివృద్ధి ప్రణాళికను రూపొందించాలన్నారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా జిల్లా విజన్ ప్లాన్ రూపకల్పన చేసుకుని.. రానున్న ఐదు సంవత్సరాల (2024-25 నుండి 2028-29)లో జిల్లాను అన్ని అభివృద్ధి చేసే విధంగా ఆయా శాఖలు గ్రామ, మండల స్థాయిలో ప్రణాళికలు రూపొందించుకుని.. లక్ష్య సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అందరి నుండి వచ్చిన ప్రతి ఒక్క సలహాలు, సూచనలను నమోదు చేసుకుని జిల్లా ప్రణాళికలు తయారు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ మీ సలహాలు, సూచనలు సిపిఓ గారికి తెలియజేయవచ్చునని, ఎవరెవరి దగ్గర స్మార్ట్ ఫోన్ ఉందో వారు క్యూఆర్ కోడ్ స్కాన్ చేసుకుని లిఖితపూర్వకంగా ఈరోజు, రేపు ( రెండు రోజులు ) మీ సలహాలు, సూచనలు తెలపవచ్చునన్నారు. తాను, అధికారులు స్వయంగా కూడా దీనిని గమనించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి మీరందరు కూడా భాగస్వాములు కావాలని, తద్వారా రాష్ట్ర అభివృద్ధికి కీలక బాధ్యత వహిస్తూ, ఆనందం సంతృప్తిని పొందవచ్చునన్నారు.

**ఉపాధి హామీ కూలీలను రైతులకు అనుసంధానం చేయాలి : జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ**

ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలను రైతులకు అనుసంధానం చేయాలన్నారు. విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, తదితర రంగాలపై మరింత ఎక్కువగా దృష్టి పెట్టి చర్యలు చేపట్టాలన్నారు. గతంలో ప్రభుత్వ స్థలాల్లో చింత చెట్లు పెంచే వారని, ప్రస్తుతం ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలలో చింత, వేప చెట్లు పెంచాలన్నారు. ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసి భూగర్భ జలాలు పెరిగేలా కృషి చేయాలన్నారు. రాయదుర్గంలో కరోనా సమయంలో మూతపడ్డ పరిశ్రమలను తిరిగి పునరుద్ధరించాలని అన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం మాట్లాడుతూ, యునాని ఆయుర్వేద, సిద్ధ, హెూమియో, మెడిసిన్ లను అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు.

నాణ్యమైన విద్యను గతంలో అందిం చామని, వాటిని మరింత నాణ్యతతో అందుబాటులోకి తీసుకురావాలన్నారు. గతంలో టెలి మెడిసిన్ ద్వారా రోగులకు సేవలు అందించామని, ప్రజల ఆరోగ్య స్థితిగతులను కూడా డిజిటల్ గా నమోదు చేశామన్నారు. నగరంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. జిల్లాలో చారిత్రాత్మక ప్రదేశాలు అభివృద్ధి చేసి పర్యాటకులను ఆకర్షించేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. అందరూ ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తే 2047 నాటికి అనుకున్న లక్ష్యాన్ని సాధించగలమన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, సిపిఓ అశోక్ కుమార్, వ్యవసాయ శాఖ జెడి ఉమా మహేశ్వరమ్మ, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, ఎల్డిఎం నర్సింగరావు, డిఎంహెచ్ఓ డా. ఈబి. దేవి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వరరావు, డ్వామా పిడి విజయలక్ష్మి, హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, జిల్లా బీసీ వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, చేనేత జౌళి శాఖ ఏడి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి రామసుబ్బారెడ్డి, ఇంచార్జి జిల్లా పరిశ్రమల శాఖ అధికారి రాజశేఖర్ రెడ్డి, సమగ్ర శిక్ష ఏపీసీ నాగరాజు, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, డిటిసి వీర్రాజు, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డా. కిరణ్ కుమార్ రెడ్డి, సర్వే ఏడి రూప్ల నాయక్, ప్రజాప్రతినిధులు, మేధావులు, ఎన్జీవోలు, రైతులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## భక్తులతో కిక్కిరిసిన

# అమ్మవారి దేవాలయాలు..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కేంద్రంలోని అమ్మవారి దేవాలయాలు భక్తులతో కిక్కిరిశాయి. దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా రెండవ రోజు శుక్రవారం అశోక్ నగర్ శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయంలో కలర్ డైమండ్స్ లేస్ అలంకరణలో అమ్మవారు నయన మనోహరంగా దర్శనమిచ్చారు. ఆలయ కమిటీ అధ్యక్షులు ఫణిరాజ్, ఆర్య రాష్ట్ర అధ్యక్షులు జగదీష్ జగన్నాథం ప్రకాష్ బద్రి లు భక్తులకు సకల సౌకర్యాలు కల్పించారు. పాతూరు అమ్మవారి శాలలో బాలా త్రిపుర సుందరి దేవిగా, పుత్తూరు అమ్మవారి శాలలో భగవతి దేవి, నవశక్తి, వెంకాళీ దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. మహా మంగళహారతి అనంతరం తీర్థ ప్రసాదాలు వితరణ గావించారు. కొత్తూరు అమ్మవారి శాలలో రాష్ట్ర బీసీ సంఘం నాయకులు రమేష్ గౌడ్ కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి

# ట్రాలీలు అందజేత

### మానవత్వం చాటుకున్న ఫార్మసిస్టులు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి ఫార్మసిస్టులు ట్రాలీలను అందించి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.ఎస్.ఎస్ వెంకటేశ్వర రావుకు ఫార్మసీ సూపర్వైజర్ ఈశ్వర్ రెడ్డి వాటిని అందజేశారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఆయా విభాగాలకు మెడిసిన్స్ తరలించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో వారి ఇబ్బందులను గమనించిన ఫార్మసిస్టులు తమ మానవ త్వాన్ని చాటుకుని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి మూడు ట్రాలీలను అందజేశారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ హేమలత, డాక్టర్ పద్మజ, డాక్టర్ సునీత, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## అర్బన్ బ్యాంకు

# గాయత్రీ దేవి రూపంలో అమ్మవారు..

### ముఖ్యఅతిథిగా విచ్చేసి దర్శనం చేసుకున్న జిల్లా రిజిస్టర్ జి.భార్గవ్



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం సుభాష్ రోడ్డు శ్రీకృష్ణదేవ రాయ భవన్ ప్రాంగణం లో రెండవ రోజు శుక్రవారం దేవీ నవరాత్రుల మహెూత్సవంలో భాగంగా గాయత్రీ దేవి అలం కరణతో అమ్మవారు దర్శన భాగ్యం కల్పించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనంతపురం జిల్లా రిజిస్టర్ జి. భార్గవ్ గాయత్రీ దేవి రూపంలో ఉన్న అమ్మవారిని దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. దసరా ఉత్సవాలను అర్బన్ బ్యాంక్ వారు నిర్వహించడం చాలా శుభ పరిణామం. అందులో భాగంగా తనకు అమ్మవారి దర్శన భాగ్యం కలిగించి నందుకు తాను ఎంతో పుణ్యం చేసుకున్నానని అన్నారు. అనంతపురం అర్బన్ బ్యాంక్ తన వ్యాపార లావాదిలతోపాటు సామాజిక స్పృహ కలిగి ఉండి సేవా కార్యక్రమాలతో పాటు ఇలా ఉత్సవాలు నిర్వహించడం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించాయి. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ వన్నే వెంకటాద్రి,గోల్డ్ బాష, పాలకవర్గ సభ్యులు రోళ్ల భాస్కర్ మాగిశెట్టి. చంద్రశేఖర్ ,కృష్ణకుమార్, బావిగడ్డి రమణయ్య, సుంకర రమేష్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## శివ బాలయోగి ఆశ్రమంలో గజలక్ష్మి అలంకరణలో అమ్మవారు..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** అనంతపురం శ్రీ శివ బాలయోగి ఆశ్రమం అనంతేశ్వర స్వామి దేవాలయంలో దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా రెండవ రోజు శుక్రవారం అమ్మవారు గజలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అనంతేశ్వరి, అనంతేశ్వరుల మూల విగ్రహాలకు భక్తుల స్వహస్తాలతో పంచామృతాభిషేకం, ఏకవార రుద్రాభిషేకం, పంచ సూత్రాభిషేకం, కుంకుమార్చన, పుష్పార్చన గావించారు. మహా మంగళ హారతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను వినియోగించారు.

## ఉరవకొండ ఎంపీడీవోగా బి.వి.రవి ప్రసాద్ బాధ్యతలు స్వీకరణ



**ఉరవకొండ మేజర్ న్యూస్:** ఉరవకొండ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బి.వి రవి ప్రసాద్ శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు. సత్యసాయి జిల్లా అగలి మండలం నుంచి ఇక్కడికి ఎంపీడీవో బదిలీపై వచ్చారు. ఉరవకొండ మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ మండల పంచాయతీ కార్యదర్శులు వసికేరి మహేష్, రమణ కుమార్, బాల పెద్ద వెంకటేశులు, రాఘవేంద్ర, శ్రీరాములు, నాగభూషణ, నాగరాజు ఎంపీడీవో రవి ప్రసాద్ ను కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీడీవోను శాలువతో సత్కరించి మొక్కను అందించారు. బాధ్యతలు తీసుకున్న ఎంపీడీవో రవి ప్రసాద్ ను తెదేపా నాయకులు ప్యారం కేశవానంద, చల్లా భగవాన్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని పలు పంచాయతీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తానని ఎంపీడీవో రవి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది హరిప్రసాద్, ప్రకాష్ గౌడ్, ఆదినారాయణ, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బుదిగుమ్మ పద్మావతి ఆలయంలో

### శ్రీ త్రిపుర సుందరి దేవి అలంకారంలో అమ్మవారు



**బెలుగుప్ప మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రామసాగరం గ్రామ సమీపంలో ఉన్నబుదిగుమ్మ శ్రీ పద్మావతి వెంకటరమణ స్వామి ఆలయంలో శ్రీ త్రిపుర సుందరి దేవి అలంకారంలో దర్శనమిచ్చారు దేవి శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు పద్మావతి అమ్మవారకి తెల్లవారుజాము నుంచి అర్చకులు వాసుదేవ స్వామి దేవి మూర్తికి పట్టు వస్త్రాలు, సుగంధ పరిమాణాలతో అందంగా అలంకరించి బాల త్రిపుర సుందరి దేవి రూపంలో కొలువు తీర్చారు అనంతరం అమ్మవారికి విశిష్ట పూజలు శా స్త్రప్తముగాజరిపారు తదుపరి భక్తులకు అమ్మవారి దివ్య మంగళ స్వరూపాన్ని దర్శించుకునే అవకాశం కల్పించారు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు ,వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు శుక్రవారము పూజా కార్యక్రమాలు చేయించిన వారు కీ. శే .జయన్న స్వామి (రామసాగ్రం)కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తుల పాల్గొని పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు అన్ని సౌకర్యాలు కల్పించారు.

## గాయత్రీ దేవిగా దర్శనమిచ్చిన కొల్హాపూరి మహాలక్ష్మి



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం హెచ్ఎల్సీ కాలనీలోని అక్కల్కోట్ మహారా జ్ వలి స్వామి ఆశ్రమం లో కొలువైన శ్రీ కొల్హాపురి మహాలక్ష్మి అమ్మవారు గాయత్రి దేవిగా దర్శనమిచ్చారు. నవరా త్రులను పురస్కరించుకొని ఆశ్రమములో ఉదయం విశేష పూజలను నిర్వహిం చారు. సాయంత్రం అమ్మ వారు గాయత్రి దేవిగా అలంకరించుకొని భక్తులకు సాక్షాత్కరించారు. మహా మంగళ హారతి అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలలో ప్రతిరోజు అమ్మవారు విశేష అలంకరణలో దర్శనమిస్తుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలన్నారు.

## భక్తిశ్రద్ధలతో శరన్నవ రాత్రులు



**పామిడి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కన్యకా పరమేశ్వరి ఆలయం, అంబా భవాణి ఆలయం, రంగసుభే ఫిర్కా భగవాన్ దాస్ విఠోబా స్వామి ఆలయాలలో భక్తులు భక్తిశ్రద్ధలతో శరన్నవ రాత్రులు ఘనంగా నిర్వహించారు. రెండవ రోజు కన్యకా పరమేశ్వరి అమ్మవారు మహాలక్ష్మీ అలంకరణలో, అంబా భవాణి అమ్మవారు గాయత్రి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారికి ప్రాతఃకాల అభిషేకాలు, కుంకుమ అర్చనలు, మహాలక్ష్మీ స్తోత్ర పారా యణం, లలిత సహస్ర నామ పారాయణం చేపట్టారు. అనంతరం భక్తులకు తీర్థ, ప్రసాదాలు పంచిపెట్టారు.

## గాయత్రీ దేవి అలంకరణలో దర్శనం ఇచ్చిన సత్య చౌడేశ్వరి దేవి



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా రెండవ రోజు శుక్రవారం నరసనాయని కుంట సత్య చౌడేశ్వరి దేవి గాయత్రీ దేవి అలంకరణలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తుల కొంగుబంగారంగా విరాజులుతున్న అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు ఆలయ పూజారులు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## గాయత్రి దేవి అలంకారంలో ఉరగాద్రి చౌడేశ్వరి దేవి

### ధనలక్ష్మి రూపంలో కొలువు దీరిన ఉద్భవలక్ష్మి అమ్మవారు



**ఉరవకొండ మేజర్ న్యూస్:** పట్టణంలోని పలు ఆలయాలతో పాటు మండల పరిధిలోని పెన్నహొబిలం పుణ్యక్షేత్రం దిగువున వెలసిన శ్రీ ఉద్భవలక్ష్మి అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. రోజుకో రూపంలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తున్నారు. ఉదయం నుంచి రాత్రి 9 గంటల సమయం వరకు పెద్ద ఎత్తున మహిళలు అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లిస్తున్నారు. రెండో రోజు ఆశ్వయుజ శుద్ధ విదియ శుక్రవారం పట్టణములోని ఊరగాద్రి చౌడేశ్వరి ఆలయంలో అమ్మవారు గాయత్రి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ చైర్మన్ కొత్త శరత్ ఆదేశాల మేరకు ఆలయ అర్చకులు ఉదయం అమ్మవారి మూలమూర్తికి పంచామృతాభిషేకం నిర్వహించి, పట్టు వస్త్రాలు, సుగంధ పుష్పాలంకరణతో అందంగా కొలువు తీర్చారు. అనంతరం విశేష పూజలు ఆచరించి, భక్తులకు అమ్మవారి దర్శన కల్పించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు సమస్త భక్త జనానికి తీర్థప్రసాదాలు అందజేశారు. విజయదశమి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఉరగాద్రి చౌడేశ్వరి అమ్మవారి ఆలయం రంగురంగుల దీప కాంతులతో శోభాయ మానంగా వెలుగు నీలుతోంది. స్థానిక పదవ వార్డు భద్రప్ప బావి వద్ద శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఆలయంలో అమ్మవారు గాయత్రీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. స్థానిక గుంతకల్ ప్రధాన రహదారి మల్లేశ్వర థియేటర్ వెనుక వెలసిన శ్రీ జగదీశ్వరి అమ్మవారి ఆలయంలో అమ్మవారు గాయత్రీ దేవి రూపంలో కొలువుదీరారు.

### ధనలక్ష్మి రూపంలో ఉద్భవలక్ష్మి అమ్మవారు...

పెన్నహొబిలం పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం దిగువున కొలువైన ఉద్భవలక్ష్మి అమ్మవారు ఆశ్వయుజ శుద్ధ విదియ రెండో రోజు శుక్రవారం భక్తులకు ధనలక్ష్మి రూపంలో దర్శన భాగ్యం కల్పించారు. ఆలయ అధికారి సాకే రమేష్ బాబు ఆదేశాల మేరకు ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు వేకువ జామునే అమ్మవారిని ధనలక్ష్మి అలంకారములో కొలువు తీర్చారు. అమ్మవారికి పట్టు వస్త్రాలు, వివిధ పుష్పాలతో అలంకరించి , అమ్మవారికి విశేష అర్చనలు, విశిష్ట పూజలు జరిపారు. అనంతరం భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యం కల్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ధనలక్ష్మి రూపంలో ఉన్న ఉద్భవలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని ఆమె ఆశీర్వచనం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

### జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవన నిర్మాణాలు

# పూర్తయ్యేది ఎన్నడు?

### ఐదేళ్లు గడుస్తున్నా పట్టించుకోని విద్యాశాఖ అధికారులు, గుత్తేదారులు



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంమై న హీరేహాళ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అదనపు గదుల భవన నిర్మాణాలు దాదాపు ఐదేళ్లు గడుస్తున్నా బేస్మెంట్ కి పరిమితమయింది. గత వైసీపీ ప్రభుత్వ హాయంలో 2020-2021 సంవత్సరంలో నాబార్డ్ నిధుల కింద రూ. 1 కోటి 60 లక్షలు ప్రభుత్వం కేటాయించింది. అయితే ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ అదనపు గదుల నిర్మాణ లు పనులు మాత్రం అర్ధాంతరంగా అలాగే ఉండిపోవాల్సి వస్తుంది. ఇరుకు గదుల్లోనే విద్యార్థులు బోధన కష్టంగా మారింది. దీంతో పాఠశాల ఆవరణంలో ఉన్నటువంటి చెట్ల కిందనే విద్యాభ్యాసనం చేస్తున్నారు. ఉన్నత పాఠశాలలో దాదాపు 1150 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఈ నేపథ్యంలో గదుల కొరత అంతా ఇంతా లేదు. ఎక్కువగానే ఉంది. పాఠశాలలో మొత్తం 20 రూములు ఉండగా , అందులో 17 గదులు మాత్రమే వాడుకలో ఉన్నాయి. దీంతో బోధన కష్టంగా మారింది. పాఠశాల సిబ్బందీ, స్టోర్ రూమ్, ఇతర వాటికి రూములు నాలుగు రూములు కేటాయించారు. గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వం లో శంకుస్థాపన చేసినటువంటి పాఠశాల అదనపు భవన నిర్మాణాలు ఎప్పుడు పూర్తయ్యా అంటూ విద్యార్థుల వారి తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఇంత జరుగుతున్నప్పటికీ , విద్యాశాఖ అధికారులు ఏ కోచనా పట్టించుకోవడం లేదని పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పలు మార్లు గుత్తేదారులకు, సంబంధిత అధికారులకు తెలియజేసిన పట్టించుకోవడంలేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో పూలకుర్తి ఉన్నత పాఠశాలలో కూడా ఇదే తరహాలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు విద్యార్థులు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వంలో అయినా అదనపు గదుల నిర్మాణాలు చేపట్టి విద్యార్థులు చదువుకు తోడ్పడాలని ప్రజల కోరుకుంటున్నారు.

## అనంత అర్బన్‌లో నో ప్లానింగ్!!

▸▸ మొదటి పేజీ తరువాయి

అనంతనగరంలోని కొవ్వూర్ నగర్, నీలం సంజీవరెడ్డి బిల్డింగ్ రోడ్డు, రవీ పెట్రోల్ బంక్ పక్కన ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా ఖజానాకు గండి కొట్టేలా కనీసం విఎల్‌టి కూడా కట్టకుండా అనధికారికంగా రెండు భారీ షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటవుతున్నాయి.. పట్టపగలే రోడ్డు స్థలాన్ని ఆక్రమించి పిల్లర్స్ వేసి మరీ కడుతున్న, నడిమి వంక ప్రధాన కూడలిలో అనధికారిక వ్యాపార సముదాయం ఏర్పాటు అవుతున్న కూడా ప్లానింగ్ అధికారులు చూస్తూ ఉండడం చూస్తే నేత మాటున వెనకున్న ఆ నేతను చూసి చర్యలకు భయపడుతున్నారని తెలిసింది. ఈ రెండు అనధికారిక భవంతుల వల్ల ప్రభుత్వ ఖజానాకు రూ. లక్షల్లో నష్టం వాటిల్లినట్లు స్పష్టంగా తెలుస్తోంది. దీనికి తోడు తగుదునమ్మా అన్నట్లుగా ఏ పాపం తెలియని ఏసీబీ, విజిలెన్స్ ను సైతం మీ జోలికి ఎవరు రారు అని అక్రమ నిర్మాణదారులకు హామీ ఇస్తూ ఈ రొంపిలోకి వారికి తెలియకుండానే లాగుతున్నారని విశ్వసనీయ సమాచారం. మీడియా సోదరులు ఈ అక్రమ కట్టడాలకు సంబంధించి చిన్నపాటి సమాచారం అడిగినా నోటీసు ఇచ్చామని, హెచ్చరించినా అక్రమ కట్టడాలు ఆగలేదని కోర్టులోనే వారి కథ చూస్తామని మీడియా వారు అడిగిన అసలు సమాచారం ఇవ్వకుండా దాటవేస్తున్నారు ఇక్కడి ప్లానింగ్ అధికారులు. అయితే ఏ మీడియా సోదరుడు ఏ భవంతి గురించి సమాచారం అడిగినా ప్లానింగ్‌లో ఉన్నతంగా ఉన్న అధికారిణి ఓ ముఖ్య నేత అనుచర మేతకు సమాచారం అందిస్తూ తన విధి నిర్వహణ అంటే ఇదే అన్నట్లుగా విధులు చేపడుతున్నట్లు తెలిసింది. ఏది ఏమైనా ఆ నేత అనుచర" మేతల పేరుతో 100 రోజుల పాలనలో అనంతనగరంలో 100కు పైగా అక్రమ కట్టడాలు వెలిశాయని అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ అనధికారిక భవంతుల వల్ల ప్రభుత్వానికి అక్షరాల రూ. కోట్లలో నష్టం వాటిల్లినట్లు సమాచారం..



నడిమి వంక ప్రధాన రోడ్డులో అనధికారికంగా కమర్షియల్ నిర్మాణాలు ఇలా

**ఆమె పేరుకే డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్. ఆమె చేసే పనే ఆమెకు సరిగా తెలియదు. అంకితభావంతో ఏనాడు విధులు నిర్వహించిన దాఖలాలు లేవు. సొంత లాభమే పరమావధిగా అనుంగు కాంట్రాక్టర్లకు దోచిపెట్టడమే లక్ష్యంగా ప్రజా సొమ్మును దుర్వినియోగం చేస్తూ పనిచేసిన చోటల్లా చెడ్డ పేరు మూట కట్టుకుంది.**

## మా కొద్దు బాబోయ్

# ఈ దాక్షాయని!



**అనంతపురం టౌన్, మేజర్ న్యూస్ :** ఎన్నో మున్సిపాలిటీలలోకీ బదిలీపై ఆమె వెళ్ళామని ప్రయత్నించిన చోటల్లా ముందుగానే పసిగట్టి మాకొద్దు బాబోయ్ ఈ దాక్షాయని అంటూ రాంరాం కొట్టేశారు. అది అహుడా కార్యాలయం కావచ్చు, డోన్ మున్సిపాలిటీ కావచ్చు.. ఎక్కడైనా ఆమె తీరు అలాగే ఉంటుంది మరి. అలాంటి అధికారానికి గత వైసిపి ప్రభుత్వం లోని ఓ ముఖ్య నేత ఒక రకమైన కమిట్మెంట్ తో ( మీరు చెప్పిన అన్ని బిల్లులు చేస్తానని హామీ ఇచ్చి) అలా అలా విధుల్లోకి చేరిందని తెలిసింది. అంతే అప్పటినుండి ఇక నగరపాలకలో ఆ అధికారిణి ప్రదర్శించిన విధి నిర్వహణ తీరు తీవ్ర అసంతృప్తి, అత్యంత అవినీతి ఆరోపణల మధ్య కొనసాగింది.

### ఆ అధికారిణి నగరపాలికలో డీఈఈ గా పని చేసిన కొన్ని బిల్లులు పరిశీలిస్తే...

వాహనాలకు సంబంధించిన తాత్కాలిక డ్రైవర్ జీతాలను అధికంగా పెట్టిందని, డాంగిల్స్ కు సంబంధించి కార్యాలయంలో రిజిస్టర్ పెట్టకుండానే బిల్లులు చేసుకుంటుందని, పనిలో కమిషన్ ఇవ్వని కాంట్రాక్టర్లను పలువురిని ఇబ్బంది పెట్టిందని, ఆమె చేసే దొంగ బిల్లులకు ఊ కొట్టని ఏఈలను ఇబ్బంది పెట్టిందని, ఇక నగరపాలక కార్యాలయ ఇంచార్జ్ ఇంజనీర్ గా ఆఫీస్ మెయింటినెన్స్ కు సంబంధించిన బిల్లులను పరిశీలిస్తే అంతే సంగతని మరికొందరు కార్యాలయ విశ్వసనీయ వర్గాలు అంటున్నాయి.

### అనంతలోను గత ఐఏఎస్, మున్సిపల్ కమిషనర్ ప్రభుత్వానికి నివేదన ఈమె మాకొద్దంటూ..

అనంతపురం నగరపాలక సంస్థలో ఆ అధికారిణిపై వచ్చిన తీవ్ర అవినీతి ఆరోపణ, విధి నిర్వహణలో నిర్లక్ష్యం ఇలా అంశాలను పరిగణలోకి తీసుకున్న గత మున్సిపల్ కమిషనర్ ఐఏఎస్ ప్రభుత్వానికి ఒక నోట్ ఫైల్ కూడా 14-03-2024న సిద్ధం చేసి పంపినట్లు ఇలా వెలుగులోకి వచ్చింది. అయితే ప్రస్తుతం ఆ అధికారిణి ప్రస్తుత ఎమ్మెల్యే దగ్గుపాటి పేరును విరివిగా వాడుకుంటూ ప్రస్తుత కమిషనర్‌కు పై విషయాలు ఏమీ తెలియకుండా కప్పిపుచ్చే పనిలో ఉందని తెలిసింది. ఆ అధికారిణికి సంబంధించిన బిల్లుల విషయం కాసింత విజిలెన్స్ నిఘా పెట్టినా మరింత అవినీతి వెలుగు చూసే అవకాశం ఉందని పలువురు భావిస్తున్నారు. ఈ అధికారిణికి సంబంధించిన మరింత సమాచారం , ఆమె చేసిన ఆ బిల్లులు విశ్వసనీయ వర్గాల ద్వారా పాఠకుల ముందుకు సవివరంగా తీసుకువస్తామని తెలియజేస్తున్నాము.



Note # 1

Report submitted.

Sub:- Anantapuramu Municipal Corporation - Enquiry report against representation given by the Smt. B. Dakshayani, Dy.E.E. AMC

Ref:- Representation given by Smt. B. Dakshayani, Dy.E.E. AMC, dated. 14-03-2024

--- o0o ---

The representation was given by Smt. B. Dakshayani, Deputy Executive Engineer, AMC stated that No Co-ordination with Assistant Engineer, AMC to complete the works in time and as per instructions of the Executive Authorities. I personally enquired both Smt. Uma Maheswari, Assistant Engineer and Smt. B. Dakshayani, Deputy Executive Engineer, it is known that due to lack of Co-ordination in the Office work this leads to delay of workflow in the Office and Contractors are suffering because of them.

I have reprimanded them many times, but they don't listen. Hence it is requested to shuffle the existing Assistant Engineer & Deputy Executive Engineer and further requested to allot new Assistant Engineer and Deputy Executive Engineer for Office maintenance for smooth running of the office work without delay.

DE Dakshayani Representation.pdf

20/03/2024 12:02 PM

K SUDHARANI
(EXECUTIVE ENGINEER 1)

Note # 2

Sir

Submitted that the Smt B. Dekshayani, Deputy Executive Engineer and Umamaheswari, Assistant Engineer (Electrical) are not doing their legitimate duties since inception of joining in Corporation. Further the duties of the both individuals was changed frequently but they are not concentrating their Role and Responsibility of the Job duties and also they are not obeying the orders of the higher Officers. Further so may complaints received from the Contractors that they are not processing the bills in time even after completion of work as per the standards.

Further, it is submitted that Smt B. Dakshayani, Deputy Executive Engineer was surrendered from AHUDA due to negligence in discharging duties and she was posted to Dhone Municipality. But Dhone Municipality Council has not agreed to join Dhone Municipality due to known fact for her gratitude in discharging duties. ...n while she was posted to Ananthapuramu Municipal Corporation.



...r submitted that the other Engineers are comparing the work job ... individuals and requesting for reduction of work load and the Ex... gineers are in embarrassing situation to convince the other Engineers.

In this view of the above and keeping in view of the smooth running of ... Engineering Wing, the both Engineers (1) Umamaheswari, Assistant Engineer an... B. Dakshayani, Deputy Executive Engineer may be surrendered to Engineer-in-Chie... (PH) Tadepalli

22/03/2024 3:19 PM

S RAMA MOHAN REDDY
(SUPERINTENDING ENGINEER (PHC))

Note # 3

Agreed to surrender both (1) Uma Maheswari, AE and (2) B. Dakshayani, Deputy EE to Engineer-in-Chief in view of repeated complaints against them from EE-1 and due to negligence in discharging their duties which is putting the corporation under bad light and embarrassment.

24/04/2024 4:19 PM

Y MEGHA SWAROOP I.A.S.
(COMMISSIONER)

ప్రభుత్వానికి సరెండర్ చేయాలని తయారు చేసిన నోట్ ఫైల్ కాపీ..

## సీఎం రిలీఫ్ ఫండ్‌కు ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ భారీ విరాళం...

**– ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి రూ. 5 లక్షల చెక్ అందజేత..**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** విజయవాడలో సంభవించిన వరద నేపథ్యంలో బాధితుల సహాయార్థం ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ నాయకులు సేకరించిన మొత్తాన్ని భారీ విరాళంగా ప్రకటించారు. శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను కలిసి ఐదు లక్షల చెక్ ను అందజేశారు. చిన్న తరహా పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్య లను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి, ఏడిపిఎస్ఎ సిఆర్ఓ రవిచంద్ర రెడ్డి, ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులు రాఘవేంద్ర, నగర అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, సత్యసాయి జిల్లా ఉపాధ్యక్షులు గుడిబండ చిత్తయ్య పాల్గొన్నారు.

## జేఎన్టీయూఏ ఎంబీఏ ఎంసీఏ సీట్లకు స్పాట్ అడ్మిషన్లు..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం ఎంబీఏ, ఎంసీఏ సీట్లకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు డైరెక్టర్ అడ్మిషన్ ఆచార్య కిరణ్మయి తెలిపారు. మిగిలిన కన్వీనర్ సీట్లలో ఎంబీఏ ఎంసీఏ కోర్సులకు ఈనెల 7వ తేదీ స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నామని, కావున స్పాట్ అడ్మిషన్లకు 2024 లో అరస సాధించడంతోపాటు డిగ్రీలు ఉత్తీర్ణులైన వారు అర్హులని ఇంతవరకు ఎక్కడ అడ్మిషన్ తీసుకోకుండా ఉండే విద్యార్థులు మాత్రమే ఈ స్పాట్ అడ్మిషన్లకు అర్హులని తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు జిరాక్స్ కాపీలను తీసుకొని 7వ తేదీ ఉదయం 9 గంటలకు జేఎన్టీయూఏ అడ్మిషన్స్ ఆఫీస్‌కు రావాలని సూచించారు.

## అనంతపురము రూరల్ ఎంపీడీవో బాధ్యతల స్వీకరణ



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురము రూరల్ మండల ఎంపీడీవోగా దివాకర్‌బాబు శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. గతంలో నార్పల ఎంపీడీవోగా పనిచేసిన దివాకర్‌బాబు ఎన్నికల నిమిత్తం వేరే జిల్లాకు తిరిగి అనంతపురము రూరల్ ఎంపీడీవోగా బదిలీ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో దివాకర్‌బాబుకు కార్యాలయ ఉద్యోగులు, పంచాయితీ కార్యదర్శులు పుష్పగుచ్చాలు అందచేసి పుష్పగుచ్చాలు శుభాకాంక్షలు తెలిపారు. అనంతపురము రూరల్ మండల ఈవోఆర్డీగా వెంకట నాయుడు కూడా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. బ్రహ్మసముద్రం మండలంలో పనిచేస్తున్న ఆయన బదిలీపై ఇక్కడికి వచ్చారు. పంచాయితీ కార్యదర్శులు ఈవోఆర్డీకు పుష్పగుచ్చాలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీడీవో కార్యాలయ ఏవో శ్రీనివాసులతో పాటు పలువురు పంచాయితీ కార్యదర్శులు బాధ్యతలు స్వీకరించారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము రూరల్ మండల సర్వసభ్య సమావేశం నేడు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో దివాకర్‌బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని, ఎంపీటీసీలు, జెడ్పిటి,గ్రామ పంచాయితీ సర్పంచ్‌లు, మండల స్థాయి అధికారులు తప్పకుండా సమయానికి హాజరు కావాలని కోరారు. మండలస్థాయి అధికారులు తమ శాఖల నివేదికలతో సమావేశానికి హాజరు కావాలని ఎంపీడీవో తెలియజేశారు.

## 50శాతం సబ్సిడితో రైతులకు పప్పుశనగ పంపిణి చేయాలి

**– సీపీఐ జిల్లా కార్యదర్శి సీ.జాఫర్**



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 50శాతం సబ్సిడితో పప్పుశెనగ పంపిణి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సీ.జాఫర్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రభుత్వం పప్పు సేనగ ధరను ప్రభుత్వం కిలో 94 రూపాయలుగా నిర్ణయించి, 25% సబ్సిడీతో 70 రూపాయల 50 పైసలుగా నిర్ణయించింది... ఓపెన్ మార్కెట్ ధరతో పోలిస్తే కేవలం ఏడు రూపాయల 50 పైసలు మాత్రమే రైతులకు సబ్సిడీ గా దక్కుతుంది. కానీ ప్రభుత్వం మార్కెట్ ధరను రూ.94 లెక్కించి 25% సబ్సిడీతో 7 రూపాయల 50 పైసలకు కేజీ ఇవ్వడం రైతులకు పెద్దగా ప్రయోజనం ఉండదని, పప్పు శనగ సబ్సిడీని 50 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. రాయలసీమ, ముఖ్యంగా అనంతపురము జిల్లాలో రబీ సీజన్‌లో నల్లరేగడి భూములు ఉన్న రైతులు అత్యధికంగా పప్పుశెనగ పంటనే రైతులు సాగు చేస్తారని తెలిపారు.రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చొరవ చూపి పప్పుశనగ 50 శాతం సబ్సిడీతో మంజూరు చేయించాలని జాఫర్ కోరారు.

# 108కి మాయ రోగం!

▸▸ మొదటి పేజీ తరువాయి

వాటిలో 50 కి పైగా కనీసం ఫిట్నెస్ లేనివి చాలానే ఉన్నాయంటూ సిబ్బంది తమ గోడు వెల్లబోసుకున్న సంబంధిత సిబ్బం ది వాటిని పట్టించుకోకుండా నిద్రావస్థలో ఉన్నారని తీవ్ర స్థాయిలో విమర్శలు వినిపిస్తున్నాయి. వాటికి చిన్నపాటి మరమ్మతులు చేపించి పెద్ద ఎత్తున తమ జేబులో నింపుకుంటున్నారంటూ తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కనీస ఫిట్నెస్ లేని వాహనాలే అధికంగా ఉండడంతో ఇలాంటి దౌర్భాగ్య పరిస్థితి ప్రస్తుత ప్రభుత్వంలో నెలకొంది అని విమర్శి స్తున్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఆరోగ్యాన్ని వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి ఎలాంటి చొరవా చూపకపోవ డంతో పేదల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయంటూ తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన మంత్రి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా ఉన్నప్పటికీ అనంతపురం జిల్లాలో ఇలాంటి దౌర్భాగ్య పరిస్థితి ఉండడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.

### ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఐదు గంటలుగా మొరాయించిన108 వాహనం

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి కూడేరుకు చెందిన ఏపీ 39 టిఎల్ 8761 నంబరు గల వాహనం శుక్రవారం సాయంత్రం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి రోగిని తీసుకువచ్చింది. అతనిని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చేర్చి తిరిగి కూడేరుకు చేరాల్సిన బండి ఫిట్నెస్ లేని కారణంగా స్టార్ట్ అవ్వలేదు. దీంతో ఒక్కసారిగా ఇతర 108 వాహనాలకు చెందిన డ్రైవర్లు పైలెట్లు సిబ్బంది దానికి తమ వంతు సహకారాన్ని అందించేందుకు దిగి వచ్చారు. అయినప్పటికీ అది మొరాయించడంతో తప్పని పరిస్థితుల్లో సాయంత్రం ఐదు గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఆసుపత్రి లోనే బస చేసి పెట్టారు. ఈ అంశంపై 108 యాజమాన్యం కు చెందిన ఓ ఉన్నతాధికారి ఆ వాహనాన్ని రాత్రి 8 గంటల సమయంలో డౌన్ చేస్తే సరిపోతుందని ఉచిత సలహా ఇచ్చి చేతులు దులుపుకున్నారు.

### మరమ్మతులు దేవుడికెరుక

రోగం వస్తే 108 గమ్యస్థానానికి చేరుస్తుందో లేదో తెలియదు కానీ ప్రమాదం మాత్రం తప్పనిసరిగా చోటు చేసుకుంటుంది అనేది ప్రస్తుత ప్రభుత్వంలో ప్రజల నోటిలో నుంచి వస్తున్న నానుడి. ఇందుకు ప్రధాన కారణం ఇటీవల చిలమత్తూరులో 108 వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడు. అనంతపురం నగర శివారులోని పాపంపేట వద్ద కనేకల్లుకు చెందిన 108 వాహనం నిద్రమత్తులో ఉన్న డ్రైవర్ (24 గంటలు విధులు నిర్వహించడంతో) ఏకంగా డివైడర్ను ఢీకొనగా ప్రమాదం చోటుచేసుకుని అందులో ప్రయాణిస్తున్న రోగితో పాటు వారి సహాయకులకు కూడా తీవ్ర గాయాలయ్యాయి. ఈ అంశాన్ని గుర్తు చప్పుడు కాకుండా సంబంధిత ఉన్నతాధికారులు మొత్తం వ్యవహారాన్ని పక్కన పెట్టేశారు. ఇలాంటి ఘటనలు ప్రస్తుతం ఐదు నెలలగా రాష్ట్రంలో పరిపాలన సాగిస్తున్న ప్రస్తుత ప్రభుత్వం ఆరోగ్యం పై చిత్తశుద్ధి లేని కారణంగానే ఇలాంటి దౌర్భాగ్య పరిస్థితి నెలకొందని తీవ్ర స్థాయిలో విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఇలాంటి వాహనాలపై కనీస పర్యవేక్షణ లేకపోవడంతోనే ఇలాంటి




దుర్భరమైన పరిస్థితి నెలకొందని విమర్శిస్తున్నారు.

### ఇన్సూరెన్స్ గోవిందా.!!

108 వాహనాలకు సంబంధించి కనీసం ఇన్సూరెన్స్ కూడా చెల్లించకుండా వాహనాలను నడుపుతున్నారని తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయి. వీటికి సంబంధించి ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న యాజమాన్య సిబ్బంది ఆ అంశానికి సంబంధించి ఎలాంటి పురోగతి అందించకపోవడంతో ఇలాంటి దుర్భరమైన పరిస్థితి నెలకొందని విమర్శిస్తున్నారు. అదేవిధంగా జిల్లా కేంద్రానికి సమీపంలోని తపోవనం వద్ద, రాప్తాడు మండల కేంద్రంలోని షెడ్ వద్ద వందల సంఖ్యలో 108 వాహనాలు మరమ్మతులకు గురై తీవ్రమైన ఖండమైన స్టేజిలో ఉన్నాయని తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఇలాంటి పరిస్థితి కి తీసుకువచ్చిన ఉద్యోగులపై రోగులు వారి బంధువులు తీవ్రంగా విమర్శిస్తున్నారు.

### విధులు నిర్వహించకుంటే ప్రమోషన్లు

108 మేనేజర్ గా అనంతపురంలో విధులు నిర్వహించిన సంజీవరెడ్డి అనే వ్యక్తిపై తీవ్రమైన ఆరోపణలు విమర్శలు వెల్లువెత్తిన నేపథ్యంలో అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా కేవలం అతనిని ఇక్కడి నుంచి మరోచోటికి బదిలీ చేసి చేతులు దులుపుకున్నారు. ఈ వ్యవహారంలో పెద్ద ఎత్తున డబ్బులు చేతులు మారాయని వారి సిబ్బంది తీవ్ర స్థాయిలో విమర్శిస్తున్నారు. విధులు నిర్వహించకుండా కనీసం కార్యాలయం తెరువకపోయినా ఏమి ఇబ్బంది ఉండదు వాహనాలు తిరగకపోయినా ప్రభుత్వంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేసిన తమను విధుల నుంచి తొలగించరు కదా అనే ధీమాతో ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న 108 సిబ్బంది అత్యంత దౌర్భాగ్యమైన నిర్లక్ష్యంతో విధులు నిర్వహిస్తున్నారని తీవ్రస్థాయిలో విమర్శిస్తున్నారు. ఏకంగా తమ విధుల పట్ల అలసత్వం నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించిన ఇతరులపై నిందలు మోపి తాము ప్రశాంత వాతావరణంలో ఉండవచ్చునని వారు ఇలాంటి నీచానికి దిగజారి వ్యవహరిస్తున్నారంటూ విమర్శిస్తున్నారు. అనంతపురం జిల్లా వ్యాప్తంగా 108 వాహనాల పట్ల తీవ్ర వ్యతిరేకత వస్తున్న నేపథ్యంలో ప్రజా పాలకులు వీటిపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## లోకేష్‌ను కలసిన టీడీపీ గుత్తి పట్టణ అధ్యక్షుడు

**అనంతపురం , మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ గౌరవ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఉండవల్లి నివాసంలో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసిన గుత్తి తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎం కే చౌదరి . చెరుకూరి లక్ష్మణ్ గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అయన సోదరుడు గుత్తి ఇంచార్జ్ గుమ్మా నూరు నారాయణ సారథ్యంలో మొదటి వంద రోజుల్లోనే గుత్తి మున్సిపాలిటీలో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని వివరించడం జరిగిందన్నారు .ఏన్నో సంవత్సరాలుగా గుత్తి చేరువు ఎండి తాగునీరు సాగునీరు ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట కోసం ఎమ్మెల్యే గుత్తి చేరువు కు నీరు తెప్పించి ప్రజల కు తాగునీటి సమస్య పరిష్కారం



చేశారన్నారు అదేవిధంగా గుత్తి ఆర్ యస్ లో దీర్ఘకాలి కంగా నేలకొన్న డ్రైనేజీ కాలువ నిర్మాణానికి రూ 15లక్షల వ్యయంతో పనులు చేశారన్నారు వీటితో నియోజ కవర్గంలో పలు అభివృద్ధి పను లు చేపడు తున్నాట్లు వారం తేలియజేశారు . మీ సహకా రంతో అభివృద్ధి కార్యక్రమాలు మరింత ముందుకు తీసుకెళ్లడానికి సహకరించాలని తెలియజేశారు.

## గాయత్రీదేవిగా దర్శనమిచ్చిన లేపాక్షి దుర్గమ్మ



హిందూపురం మేజర్ న్యూస్: ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన లేపాక్షి ఆలయంలో వెలసిన శ్రీ దుర్గా వీరభద్రేశ్వర స్వామి ఆలయంలో విజయదశమి శరన్నవరాత్రుల లో భాగంగా రెండో రోజు దుర్గాదేవికి గాయత్రీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చింది. ఈ సందర్భంగా లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమా నందన్ ఆలయంలో అమ్మవారి నవరాత్రులు శోభాయ మానంగా జరిగేలా రోజు రోజు కొత్తదనంతో అమ్మవారికి అలంకరణ వివిధ రకాల సుగంధ పరిమళ పుష్పాలతో ప్రత్యేక చొరవ తీసుకొని ఏర్పాటు చేయడం జరిగింది

# రోగుల సేవ.. దైవ సేవతో సమానం

**- శ్రీ సత్య సాయి సేవా సమితి నిర్వాహకులు.**

**ధర్మవరం టౌన్ న్యూస్** రోగులకు చేసే సేవ దైవ సేవతో సమానమని శ్రీ సత్య సాయి సేవాసమితి నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 360 మందికి భోజనపు ప్యాకెట్లను వాటర్ ప్యాకెట్స్ ను వైద్యులు, నర్సుల చేతులు మీదుగా అందజేశారు. అనంతరం ప్రత్యేకంగా గర్భిణీ స్త్రీలకు స్వీట్లు కూడా పంపిణీ చేశారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ ఈ సేవా కార్యక్రమానికి దాతగా కీర్తిశేషులు దాసరి తులసమ్మ వారి భర్త వెంకటస్వామి సహాయ సహకారాలు అందించడం జరిగిందని, ఇందుకు కృతజ్ఞతలను తెలియజేశారు. పుట్టపర్తి సాయిబాబా ఆశీస్సులతో శ్రీ సత్య సాయి సేవ సమితి వివిధ సేవా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోందని తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ మాధవి మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహణ రోగులకు ఎంతగానో ఉపయోగపడతాయని, వరం లాగా అవి మా ప్రభుత్వ ఆసుపత్రికి



రావడం మాకెంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. ఆసుపత్రి, రోగులు తరఫున సూపర్డెంట్ సత్య సాయి సేవ సమితి నిర్వాహకులకు కృతజ్ఞతలను తెలియజేశారు. ఇటువంటి కార్యక్రమాల్లో ఆసక్తిగా ఉన్న దాతలు ఎవరైనా సెల్ నెంబర్ 9966047044 గాని 903044065కు గాని సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు.

## ఉచిత ఇసుక హామీ అమలు చేయండి..

**-సిపిఎం, సిఐటియు నాయకుల డిమాండ్.**

**ధర్మవరం టౌన్ న్యూస్:** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రజలకు అధికారంలోకి రాగానే ఉచిత ఇసుక పాలసీను అమలు చేస్తామన్న హామీలు నిలబెట్టాలని సిపిఎం జిల్లా నాయకులు పెద్దన్న ఎస్హెచ్ భాష, సీఐటీయూ నాయకులు జెవి రమణ, అయూబ్ ఖాన్, ఆదినారాయణ, రవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో మహేష్ కు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మార్కెట్ యార్డులో ఇసుక రీచ్ ను ఏర్పాటు చేయాలని, గృహ నిర్మాణం చేస్తున్న ప్రజలందరికీ ఇసుక అందుబాటులో ఉండే విధంగా కార్మికులకు పని కల్పించే విధంగా వెంటనే చర్యలు గైకొనాలని తెలిపారు. ఇసుక ట్రాక్టర్లకు ప్రజలు ఇబ్బందులు లేకుండా బాడుగలు ఉండేటట్లు చర్యలు చేపట్టాలని, ఇసుక దందాను వెంటనే అరికట్టాలని తెలిపారు.

**ధర్మవరంలో లేబర్ ఆఫీస్ ఏర్పాటు చేయండి**

ధర్మవరం పట్టణంలో లేబర్ ఆఫీసును ఏర్పాటు చేయాలని ఆర్డీవో మహేష్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జేవి



రమణ, పెద్దన్న ఎస్హెచ్ భాష, ఆయుఃఖాన్ మాట్లాడుతూ గతంలో ధర్మవరంలో లేబర్ ఆఫీస్ ఉండేదని, జిల్లా ఏర్పాటు జరిగిన తర్వాత కొత్తచెరువుకు బదిలీ చేయడం సరైన పద్ధతి కాదని తెలిపారు. అధికారులకు, కలెక్టర్కు పలుమార్లు విన్నవించుకున్న ఫలితం లేదని వారు బాధని వ్యక్తం చేశారు. ధర్మవరంలో 50 వేల మంది కార్మికులు ఉన్నారని ఈ కార్మికులకు లేబర్ ఆఫీసు తప్పనిసరిగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేబర్ ఆఫీస్ ఏర్పాటు చేయని యెడల సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు.

# మంత్రి సవిత చేనేత పరిశ్రమపై స్పందించాలి..

**-అధికారుల బదిలీలతో సమస్య పరిష్కారం కాదు.....**

**-సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి ముసుగు మధు.**

**-చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణ**

**ధర్మవరం టౌన్ న్యూస్** చేనేత పరిశ్రమపై చేనేత జోలి శాఖ మంత్రి సవిత స్పందించాలని, అధికారులు బదిలీలతో సమస్య పరిష్కారం కాదని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు, ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణ తెలిపారు. ఈ సందర్భంగాపట్టణంలో ఎన్జీవోస్ నందు చేనేత కార్మిక సంఘాల సమావేశం నిర్వహించడం జరిగింది. అనంతరం సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణ మాట్లాడుతూ ధర్మవరంలో చేనేతకు కేటాయించిన 11 రకాల రిజర్వేషన్ చట్టాన్ని ఉల్లంఘించి, విచ్చలవిడిగా పవర్ లూమ్స్ లో పట్టు చీరలు తయారు చేస్తున్నారు అని మండిపడ్డారు. కానీ రిజర్వేషన్ చట్టాన్ని కాపాడాల్సిన ఎన్ఫోర్స్మెంట్ అధికారులు అక్రమార్కులతో చేతులు కలిపి, చేనేత కార్మికుల కష్టానికి శాపంగా మారుతుండడం దారుణమన్నారు. ఇప్పటికే పట్టణంలో చేనేత కార్మికులు గిట్టుబాటు ధరలు లేక పెరిగిన ధరలతో కుటుంబాన్ని పోషించలేక పురుగుల మందు త్రాగి, ఉరి వేసుకుని ఆత్మహత్యలు చేసుకోవడం ఎంతో బాధను కలిగిస్తోందని తెలిపారు. పెద్ద దిక్కును కోల్పోయిన ఆ కుటుంబం ఎలా బ్రతకాలో అధికారులు, ప్రభుత్వం ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఆత్మహత్యలన్నీ కూడా జౌళి శాఖ ఎన్ఫోర్స్ మెంట్ నిఘ వైఫల్యమే అని వారు స్పష్టం చేశారు. ఇప్పటికే పట్టణంలో ఒకే బిల్డింగ్ లో 100 నుంచి 200 వరకు లూమ్స్ మగ్గాలను నడుపుతున్నారంటే, సంబంధిత అధికార యంత్రాంగం ఎంతవరకు వైలేషన్ జరగకుండా అడ్డుకుంటున్నారు అని ప్రశ్నించారు.ఇప్పటివరకు పట్టణంలో చేనేత బకాసులను వదిలి, ఒకటి రెండు మగ్గాలు నేస్తున్న యజమానులపై కేసులు పెట్టి, తూతూ మంత్రంగా చేతులు దులుపుకుంటున్నారే తప్ప,



చేనేత రిజర్వేషన్ చట్టాన్ని అమలు కానివ్వకుండా అడ్డుకుంటున్న వారిపై ఎలాంటి కేసులు నమోదు చేయకపోవడంపై అధికారులు శీతకన్ను చూపిస్తున్నారనేది దీనికి నిదర్శనం అని అన్నారు. పవర్ లూమ్స్ మగ్గాల నుండి చేనేత పరిశ్రమను కాపాడాలని అలాగే ఎన్ఫోర్స్మెంట్ ఆఫీస్ ధర్మవరంలో ఏర్పాటు చేయాలని, ఇప్పటికే జె ఆర్ సిల్క్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో ఒక పెద్ద ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి వందల పవర్ లూమ్స్ మగ్గా లు ఏర్పాటు,పవర్ లూమ్స్ లో ఫీవర్ టు ప్యూర్ యదేచ్ఛగా నడుపుతున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకుపోవడం అధికారులు చేతివాటం కనపడుతుంది అని దుయ్యబట్టారు. అదేవిధంగా 2019 లేబర్ యాక్ట్ అమలు చేయలేదు అని, ఇప్పటికైనా చేనేత జౌలిశాఖ మంత్రి వర్యులు సవిత తగు చర్యలు చేపట్టాలని తెలియజేశారు అలాగే నేతన్న నేస్తం 24 వేల నుంచి 36 వేల రూపాయలు వెంటనే అమలు చేసి, చేనేత కార్మికులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత జిల్లా అధ్యక్షులు పూల లక్ష్మీనారాయణ, గౌరవ అధ్యక్షులు వెంకటస్వామి, ఏఐటిసి జిల్లా నాయకులు రమణ,జిల్లా ఉపాధ్యక్షులు చట్టా రవి,, పట్టణ కార్యదర్శి రవికుమార్, రమణ, వెంకటస్వామి, ఆదినారాయణ, హరి, దేవ, పాలగిరి శ్రీధర్, శ్రీనివాసులు, సురేష్, బాల రంగయ్య, అధిక సంఖ్యలో చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## కమ్యూనికేషన్ స్కిల్స్ఉంటే ఏ రంగంలోనైనా రాణించవచ్చు..

**- ప్రిన్సిపాల్ హర్షవర్ధన్.**



**ధర్మవరం టౌన్ న్యూస్:** చదువుతోపాటు ప్రతి విద్యార్థికికమ్యూనికేషన్ స్కిల్స్ ఉంటే ఎలాంటి రంగంలోనైనా ఉన్నత స్థితిలో నిలవగలుగుతారని వివేకానంద డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ హర్షవర్ధన్ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల నందు బెంగళూరుకు చెందిన టెక్నో హబ్ సొల్యూషన్స్ కంపెనీ వారిచే కళాశాల విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ , ప్లేస్మెంట్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల డైరెక్టర్ లక్ష్మీనారాయణ రెడ్డి, కళాశాల కరస్పాండెంట్ భాస్కర్ రెడ్డి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో ప్రతి విద్యార్థి ప్రోగ్రామింగ్ పైనే దృష్టి పెట్టకుండా క్రిటికల్ థింకింగ్, ప్రాబ్లం సాల్వింగ్ పై దృష్టి పెట్టినప్పుడే తాము అనుకున్న ఉద్యోగాలను సాధించగలరని వారు తెలిపారు. కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ తమ కంపెనీ గ్రామీణ విద్యార్థులకు వివిధ టెక్నాలజీ ల నందు ట్రైనింగ్ ఇచ్చి వారు త్వరగా తాము కోరుకున్న ఉద్యోగాలను సాధించేలా ప్రోత్సహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఏవో రమేష,అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా దసరా శరన్నవరాత్రి వేడుకలు

**ధర్మవరం టౌన్ న్యూస్:** పట్టణంలోని గాంధీనగర్ గల శ్రీ మహాలక్ష్మి చౌడేశ్వరి దేవి ఆలయంలో రెండవ రోజు శరన్నవరాత్రుల మహోత్సవ వేడుకలు ప్రారంభమయ్యాయి. ఆలయ కమిటీ, భక్తాదుల నడుమ ప్రత్యేక పూజా కార్యక్రమాలను అర్చకులు విజయ్ కుమార్ నిర్వహించారు. అమ్మవారి దర్శనార్థం వేలాది సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించడం విశేషం.అనంతరం అమ్మవారు శ్రీ మహాలక్ష్మి అలంకరణలో భక్తాదులకు దర్శనం ఇచ్చారు. భక్తాదులకు అన్ని సౌకర్యాలను ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రెసిడెంట్ రంగం ఆది, కమిటీ సభ్యులు ఎం లక్ష్మి నరసింహులు, అన్నం మల్లీ, గజేంద్ర, పోలా నారాయణస్వామి ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, ఆలయ సేవా కార్యకర్తలు పాల్గొన్నారు



## టిడిపి కార్యకర్తకు రూ.80, వేలు ఆర్థిక సాయం

**- మంత్రి సవితమ్మ**

**రొద్దం మేజర్ న్యూస్** రోడ్డు ప్రమాదంలో గాయపడి బెంగళూరులో చికిత్స పొందుతున్న ఆర్ లోచర్ల గ్రామానికి చెందిన తెలుగు దేశం పార్టీ కార్యకర్త శ్రీరా ములు కు రాష్ట్ర బీసీ సం క్షేమ శాఖ మంత్రి సవి



తమ్మ 80 వేలు ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా ఆర్ లో చర్ల మాజీ సర్పంచ్ హనుమంతరాయుడు, మురళి,ముత్యాలు, రామంజి, రామకృష్ణ,ఉన్నారు.

## శ్రీ గాయత్రి దేవిగా దర్శనమిస్తున్న శ్రీ విజయ చౌడేశ్వరి దేవి

**తాడిపత్రి మేజర్ న్యూస్:** దసరా ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ విజయ చౌడేశ్వరి దేవి దసరా శరన్నవరాత్రుల్లో శ్రీ విజయ చౌడేశ్వరి దేవి అమ్మవారు వేదమాత శ్రీ గాయత్రీ దేవిగా భక్తులకు శుక్రవారం దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి నాయకులు మాట్లాడుతూ మాట్లాడుతూ.. 'గాయత్రీ దేవిని పూజిస్తే సకల కోరికలు నెరవేరుతాయి. కాగా రెండో రోజు అమ్మవారిని నారింజ రంగు వస్త్రంతో అలంకరించి కనకాంబరాలతో అమ్మను పూజించాలి అని శాస్త్రం చెబుతోంది. అలానే గాయత్రీ దేవి అలంకారంలో ఉన్న అమ్మవారికి నైవేద్యంగా కొబ్బరి అన్నం నివేదించాలి.' అని తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షులు హరీష్ రెడ్డి, కన్వీనర్ పోతుల గంగాధర్ యాదవ్ ,కోశాధికారి హనుమంత్ రెడ్డి, వాసి శేఖర్ ,అనంత శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి మహేంద్ర సాయికిరణ్, ఆర్చకులు విశ్వ ,రామ్నాథ్ పాల్గొన్నారు



## హిరేహాళ్ ఎంపీడీవోగా ఎస్.దాసనాయక్ బాధ్యతలు స్వీకరణ



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : హీరేహాళ్ మండల అభివృద్ధి అధికారిగా శుక్రవారం ఎస్. దాసా నాయక్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న జి. రఘునాథ్ కర్నూలుకు బదిలీ కావడంతో దాసా నాయక్ బ్రహ్మస ముద్రం నుంచి హీరేహాళ్కు బదిలీపై వచ్చారు. ఈ సందర్భం గా ఏవో బలరాం రావు , పంచాయతీ కార్యదర్శులు, ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## జేసీ దివాకర్ రెడ్డిని కలిసిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల



మడకశిర,మేజర్, న్యూస్: ఉమ్మడి అనంతపురం జిల్లా సీనియర్ నేత ,మాజీ మంత్రివర్యులు జెసి దివాకర్ రెడ్డి ని మాజీ ఎమ్మెల్సీ గుండు మల శుక్రవారం దివాకర్ రెడ్డి నివాసం వద్ద మర్యాద పూర్వకంగా కలిశారు.తొలుతగా ఆయన కు పూలమాలలు వేసి,శాలువా కప్పి సన్మానించారు.అనంతరం నియోజక వర్గ తాజా రాజకీయాలపై వారు ఇరువురు చర్చించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్లు లక్ష్మీనారాయణ, మనోహర్ పాల్గొన్నారు..

## పుట్టపర్తి రూరల్ ఎస్సై బాధ్యతలు స్వీకరణ



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: పుట్టపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ లింగన్న నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. శు క్రవారం రూరల్ పోలీస్స్టేషన్లో బాధ్యతలు చేపట్టారు. అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలోని జిల్లా ఎస్పీ వి.రత్న మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. విధులలో అంకితభావంతో పనిచేసి పోలీస్ ప్రతిష్టను పెంచే విధంగా చూడాలని ఎస్పీ సూచించారు. ఈ సందర్భంగా ఎస్సై లింగన్న మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి గ్రామంలో ప్రజలు సహకరించాలని కోరారు.



## ఆర్ఐకు వినతి

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఆర్ ఐ మహబూ బ్ బాషా కు సిపిఎం నాయ కులు వింత పత్రం అందజేశారు. టిడిపి కూటమి ప్రభుత్వం ఉచిత ఇసుక వాగ్దానాన్ని అమలు చేయాలని, ప్రతి నియోజకవర్గంలో ఒక ఇసుక రీచ్ పాయిం టును ఏర్పాటు చేయాలి,2014-19. మధ్య ఉన్న రేటునే అమలు చేయాలి, లేబర్ కోడ్లను అమలు చేయాలి, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి, భవన నిర్మాణ కార్మికులు మరణించిన వారికి ఇన్సూరెన్స్ అమలు చేయాలని, ఇవ్వాలి అర్హులైన పేదలకు, పక్క గృహాలు అమలు చేయాలని ఆ వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు శ్రీరాము లు, కుల్లాయప్ప, గంగాద్రి, రాము, తదితరులు పాల్గొన్నారు.

## నల్లమాడ ఎస్సైగా దాదాపీర్ బాధ్యతల స్వీకరణ



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండల నూతన ఎస్సైగా దాదా పీర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. పుట్టపర్తి విఆర్ నుంచి నల్ల మాడ ఎస్సైగా ఉన్న తాధికారులు బదిలీ చేశారు. గత పది సంవత్సరాల క్రితం నల్లమాడలోని ఏఎస్ఐ గా విధులు నిర్వహించి మండల ప్రజలకు సుపరిచి తుడుగా ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం గ్రామాలలో పర్యటించి కృషి చేయడం జరిగింది. నూతనంగా ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేయడం జరుగు తుందని ప్రజలకు అందుబాటులో ఉండి కృషి చేయడం జరుగుతుందన్నారు. ే

## కార్యదర్శులు బాధ్యతలు స్వీకరణ





నల్లచెరువు, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని నల్లచెరువు కార్యదర్శి వసుంధర గాండ్లపెంట మండలం మలమీద పల్లికి, తలమర్లవాండ్ల పల్లి కార్యదర్శి రమణప్ప నాయుడు తలుపుల మండలం కుర్లి కి బదిలీ అయ్యారు. వీరి స్థానం లో నల్లచెరువు కార్యదర్శిగా నరేష్ కుమార్ తలమర్ల వాండ్ల పల్లి కార్యదర్శిగా, గంగా ధర్ ను అధికారులు నియమించారు. ఇరువురు కార్య దర్శులు శుక్రవారం విధులో చేరారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు పై అధికారులు సూచనలుతో ప్రజలు కు అందుబాటులో ఉంటూ ప్రజాసమ స్యల పరిష్కారంకోరకు కృషి చేస్తామని తెలిపారు.

# మంత్రి దృష్టికి ముంపు బాధితుల సమస్యలు : ఎంపీపీ



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** మండలంలోని జిల్లేడు బండ రిజర్వాయర్ నిర్మాణం కారణంగా ముంపునకు గురి అయ్యే ప్రజల సమస్య లను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ దృష్టికి తీసుకొని వెళ్తానని ఎంపీపీ ఆదినారా యణ యాదవ్ పేర్కొన్నారు. శుక్ర వారం మండల పరిధిలోని పొడరాల పల్లిలో నిర్వహించిన శుభకార్యానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లేడు బండ రిజర్వాయర్ నిర్మాణం కారణంగా తమ జీవనాధారమైన భూములను, నివాస గృహాలను, ఉపాధిని కోల్పోతున్నామని, రిజర్వాయర్ నిర్మాణం కారణంగా ముంపున కు గురి అయ్యే బాధితులకు ప్రభుత్వం న్యాయ మైన పరిహారం నేటికీ ప్రకటించలేదని, ఎంత విస్తీర్ణంలో భూమి సేకరిస్తున్నది తెలపడం లేదన్నారు. గత ప్రభుత్వం ఒంటె ద్దు పోకడల తో రిజర్వాయర్ నిర్మాణ పనులను చేపట్టారని. తమకు న్యాయం అందించాలంటూ అధికారులకు ప్రజాప్రతినిధులకు వివరించిన ఫలితం లేకుండా పోయిందన్నారు, అప్పటి కూటమి నాయకులు తమ ఇట్టి బాధలు గుర్తించి తగు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని వారు ఈ సందర్భంగా ఎంపీపీ ఆదినారా యణ యాదవ్ కు గుర్తు చేశారు. గత వైకాపాలనలో ప్రతిపక్ష పార్టీలు అందరూ కలిసి ముంపు బాధితులకు న్యాయం చేయడానికి సిద్ధం కావడం జరిగిందని, ఎన్నికల సమయంలో సైతం ముంపు బాధితులకు వారి అనుమతితో తగు పరిహారం అందించి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని ఆహామీ నెరవేర్చడానికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ వారికి హామీ ఇచ్చారు. ముంపు బాధితుల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకుని వెళ్తానని ఈ సందర్భంగా ప్రజలకు తెలిపారు. అనంతరం పొడరాళ్లపల్లి లో నిర్వహించిన శుభ కార్యక్రమానికి హాజరై వారిని ఆశీర్వదించారు.

## వాసవిమాత శరన్నవరాత్రి ఉత్సవాలు



తనకల్లు, మేజర్ న్యూస్ : తనకల్లు మండల కేంద్రంలోని స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరీ అమ్మవారి ఆల యంలో శుక్రవారం రెండవ రోజు దసరా శరన్నవరాత్రులను పురస్కరిం చుకొని గంగపూజ, హెూమ ము, అభిషేకము, అమ్మవారికి పసుపు, కుంకుమలతో ప్రత్యేక అలంకరణ కుంకుమా ర్చన, మహా మంగళ హారతి తీర్థ ప్రసాద వినియోగము గావిం చారు . అనంతరం అమ్మవారి పూజల్లో పాల్గొన్న భక్తాదులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లా డుతూ నవరాత్రి ఉత్సవాలలో ప్రతిరో జు అమ్మవారి విశేషాలంకరణలతో దర్శనమిస్తున్నారు భక్తులు పాల్గొన్నారు.

## ఐచర్ వాహనం అప్పగింత




తనకల్లు, మేజర్ న్యూస్: ప్రభుత్వ సబ్సిడీ విత్తన వేరుశనగ కాయలు 333 బ్యాగు లు నాలుగు నెలల క్రితం అక్రమ తరలి స్తుండగా పట్టుబడిన వాహనమును శుక్రవారం ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు ఐచర్ వాహ నమును యజమాని అనారోగరీత్యా డ్రైవర్ నారాయణ కు అప్పగించడం జరిగిందని ఏవో శ్రీహరి నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో మనోహర్, ఈతోడు మాజీ సర్పంచ్ విశ్వ నాథరెడ్డి పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలు అమలు చేయాలని వినతి

తనకల్లు, మేజర్ న్యూస్: గత ఎన్నికల సమయంలో కూటమి నాయకులు ఉచిత ఇసుక హామీ అమలపై సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యా లయం వద్ద శుక్రవారం భవన నిర్మాణ కార్మికుల సంఘం, సిఐటియు, రైతు సంఘం ఆధ్వర్యంలో వీఆర్వో వేమ నారాయణకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందిం చారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి వంద రోజులు పైగా అవుతోందని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేయాలని నాయకుడి డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో సిఐటియు జిల్లా కౌన్సిల్ సభ్యులు ఒంటెద్దు వేమన్న, భవన నిర్మాణ కార్మికులు శ్రీనివా సులు, కమిటీ సభ్యులు ఎస్వీ రమణ, సిపిఎం మండల కార్యదర్శి ఎం శివన్న పాల్గొ న్నారు.



## పురంలో సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం



హిందూపురం టౌన్ మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి వంద రోజులలోనే గీత కార్మి కుల మద్యం దుకాణా లకు ఈడిగా రిజర్వేషన్ ద్వారా 10% ఇవ్వడం తో హర్షం వ్యక్తం చేస్తూ పట్టణంలో స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు కృతజ్ఞతలు తెలుపుతూ ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కల్లు గీతా కార్మికులు అలాగే ఎన్నో సంవత్సరాల నుండి కల్లు జీవనోపాధి చేసుకుంటున్న గీత కార్మికులను పురం లో పలువురు వ్యక్తులు భయభ్రాంతులకు గురి చేస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని అటువంటి వారిపై సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానిక తాసిల్దార్ కు , ఎక్సేంజ్ సీఐ కు వినతి సమర్పించారు. ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మికుల అధ్యక్షులు జి రామకృష్ణ , వెంకటనారాయణ, హరినాథ్, కిరణ్ గౌడ్, చంద్రశేఖర్, శంకర్, చంటి ,నవీన్ గౌడ్, హనుమంతు, పాల్గొన్నారు.

## 6న కదిరిలో వడ్డెర ఉద్యోగస్తుల కార్యవర్గ సమావేశం

హిందూపురం మేజర్ న్యూస్:-ఉమ్మడి అనంతపురం జిల్లా వడ్డెర ఉద్యోగస్తుల కార్యవర్గ సమావేశం ఆదివారం 6న కదిరిలో ఎస్ఎంజెఎల్ డిగ్రీ కళాశాలలో జడ్జి నివాస గృహాల ఎదురుగా అనంతపురం రోడ్డులో జరిగే సమావేశాన్ని జయప్రదం చేయాలని హిందూపురం వడ్డెర ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగస్తులు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా గుంటూరు, విజయవాడ ,ఒంగోలు, నెల్లూరు, తిరుపతి చిత్తూరు జిల్లాల నుంచి పెద్ద ఎత్తున ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగస్తులు హాజరవుతారని కావున ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగస్తులందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు.

## ఎస్ఐను కలిసిన వైసిపి నాయకులు

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల నూతన యస్.ఐ మక్బుల్ భాష బాధ్య తలు స్వీకరించిన విషయం విత్తమే. శుక్రవారం ఎస్సైను స్థానిక పోలీస్ స్టేషన్ నందు మండల వైస్సార్సీపీ నాయ కులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దశరథ నాయుడు, కళ్లిపల్లి శ్రీనివాసులు, బాబు రెడ్డి, యల్లారెడ్డి, ఉత్తన్న లు ఉన్నారు.








సమావేశంలో మాట్లాడుతున్న బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, కలెక్టర్ టీఎస్ చేతన్, కదిరి ఎమ్మెల్యే వెంకటప్రసాద్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర

# అభివృద్ధిలో సత్యసాయి జిల్లా అగ్రగామిగా ఉండాలి : మంత్రి సవిత

- సత్యసాయి జిల్లాకు ప్రత్యేకత ఉంది - కలెక్టర్ టిఎస్ చేతన్..
- 101 ఎకరాలలో పరిశ్రమల స్థాపనకు కృషి చేద్దాం....పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర
- పరస్పర సహకారంతో అభివృద్ధి సాధిద్దాం - ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా అభివృద్ధి పథంలో ప్రథమ స్థానంలో నిలుపుదామని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రమైన పుట్టపర్తి లోని సాయి ఆరామం నందు జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అధ్యక్షతన స్వర్ణాంధ్రఏ2047 లో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లా విజన్ పై ఎమ్మెల్యేలతో సమీక్ష జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి సవిత మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నవంబర్ 1న వచ్చే ఐదు ఏళ్ల అభివృద్ధి ప్రణాళికను విడుదల చేయనున్నారని, అందులో భాగంగా శ్రీ సత్య సాయి జిల్లా నుంచి యాక్షన్ ప్లాన్ ఇవ్వడానికి ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు మీ సూచనలతో కూడిన ప్రతిపాదనలు ఇవ్వాలన్నారు. అధికారులు బాధ్యతగా పని చేసి అభివృద్ధికి సహకరించాలన్నారు. చేనేత కార్మికులకు పెద్దపీట వేయాలని రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, చేనేతలు తయారుచేసిన వస్త్రాలకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించబోతున్నామని, త్వరలో అమ్మకం దారులు- కొనుగోలుదారుల సమావేశం నిర్వహిస్తున్నామని, ధర్మవరంలో ఎన్ఫోర్స్మెంట్ కార్యాలయం ఏర్పాటు చేశామన్నారు.
అనంతరం జిల్లా కలెక్టర్ టీఎస్ చేద్దాం మాట్లాడుతూ శ్రీ సత్య సాయి జిల్లాకు ప్రత్యేకత ఉందని అగ్రికల్చర్, ఇండస్ట్రియల్, సర్వీసెస్ సెక్టర్ లు సమపాళ్లలో ఉన్నాయన్నారు. జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూము లు ఉన్నాయని, సోలార్ పార్క్ ఏర్పాటుకు అవకా శాలు ఉన్నాయని, జిల్లాలో పర్యటకం అభివృద్ధి అవకాశం ఎక్కువగా ఉందన్నారు.
అంతకుమునుపు కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ రాజకీయ నాయకులకు సూపర్ పవర్ ఉంటుందని అది అధికారంలో ఉన్న వారికి అయినా, ప్రతిపక్షంలో ఉన్నవారికైనా ఒకటే అన్నారు. కష్టపడి పని చేయడానికి మేము సిద్ధంగా ఉన్నామని, నిజాయితీగా ఏదైనా ప్రతిపాదన మేము పెట్టినప్పుడు అధికారులు మాకు మద్దతు ఇవ్వాలని కోరారు.
ఈ సందర్భంగా పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర మాట్లాడుతూ కప్పల బండ పొలంలో సేకరించిన 101 ఎకరాలలో పరిశ్రమల స్థాపనకు కృషి చేయాలన్నారు. చాలా కాలం నుంచి ఆ ప్రాంతం ఖాళీగా ఉందని, కొత్త దరఖాస్తులతో అక్కడ చిన్న స్థాయి పరిశ్రమలు ఏర్పాటుకు అధికారులు చొరవ చూపాలన్నారు. పుట్టపర్తి విమానాశ్రయం నుంచి విమానాల రాకపోకలకు ప్రతిపాదన చేయాలని కోరారు. 100 కోట్లతో చేపట్టిన తాగునీటి ప్రాజెక్టు పనులు నిలిచిపోయాయని వాటిని వెంటనే పూర్తి చేయడానికి చర్యలు చేపట్టాలన్నారు. ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తికి దేశ విదేశాల నుంచి వేల సంఖ్యలో భక్తులు వచ్చి వెళుతున్నారని, వచ్చే ఏడాది సత్య సాయి బాబా శత జయంతి వేడుకలు జరుగును ఉన్నాయని, పుట్టపర్తి లోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఏదైనా ప్రత్యేక కార్యక్రమం చేపట్టడానికి ప్రణాళిక సిద్ధం చేయాలని కోరారు. సత్య సాయి ట్రస్ట్ తో సంప్రదించి ప్రణాళికతో కార్యక్రమాలు చేపడితే పుట్టపర్తికి పూర్వ వైభవం వస్తుందన్నారు. పుట్టపర్తిని క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా ధ్రువీకరించాలని, ప్లాస్టిక్ నియంత్రణను పూర్తిగా అమలు చేద్దాం అన్నారు. సత్య సాయి జిల్లా కేంద్రంలో నూతన భవనాల నిర్మాణానికి అవసరమైన భూమిని సేకరించాల్సి ఉందని, త్వరలో భవన నిర్మాణాలకు శ్రీకారం చూడదామన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎస్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు, కళ్యాణదుర్గం,
కంబదూరు, బ్రహ్మసముద్రం, గుంతకల్లు
రూరల్, విడపనకల్లు, వజ్రకరూరు,
అమరాపురం, రొళ్ల, గుడిబండ, అగళి,
రాయదుర్గం రూరల్, బొమ్మనహాల్,
గుమ్మగట్ట, నార్పల, పెనుకొండ ఇన్ చార్జ్,
పెనుకొండ టౌన్, పెనుకొండ రూరల్,
చెన్నేకొత్తపల్లి, రామగిరి

# జీ తెలుగులో తారల సందడి

## - గుంతకల్లులోని మెగా ఈవెంట్ రేపు టీవీలో ప్రసారం

**అనంతపురం , మేజర్ న్యూస్ :** అశేష ప్రేక్షకాదరణతో జీ తెలుగు సీరియల్స్, ప్రత్యేక కార్యక్రమాలతో తెలుగు ప్రేక్షకులను అలరిస్తోంది. ప్రేక్షకులకు రెట్టింపు వినోదాన్ని ఎప్పటికప్పుడు ప్రత్యేక కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్లే జీ తెలుగు తాజాగా గుంతకల్ వేదికగా అభిమానులకు అద్భుత అవకాశాన్ని అందించింది. జీ తెలుగు సీరియల్స్ ముక్కుపుడక, జగద్ధాత్రి, సూర్యకాంతం నటీనటులు తమ అభిమానులను నేరుగా కలిసేందుకు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం విజయవంతమైన విషయాన్ని గుర్తు చేశారు. అభిమాన ప్రేక్షకుల మధ్య కోలాహలంగా జరిగిన కార్యక్రమంగా 'ముక్కుపుడక మహారాణి %ఎం% మెగా జగద్ధాత్రి' ఈ ఆదివారం, అక్టోబర్ 06న మధ్యాహ్నం 1:30 గంటలకు మీ జీ తెలుగు టీవీ ఛానల్ లో ప్రసారం కానున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఎనర్జిటిక్ యాంకర్ లాస్య వ్యాఖ్యాతగా, సీరియల్స్ నటీనటులు ఈ వేదికపై నుంచి తమ అభిమానులతో సంభాషించి వారిసంతోషంలో పాలు పంచుకున్న తదితర కార్యక్రమం తో పాటు నటీనటుల అదిరిపోయే ఎంట్రీతో ఆరంభమైన కార్యక్రమంను, నటీనటుల సరదా సంభాషణలు, ఆటపాటలతో ఆద్యంతం వినోదం పంచిన జీ తెలుగు అభిమానులతో సంగ్రామంగా సాగిన ఈ కార్యక్రమానికి మహిళా క్రికెటర్ హరిత ముఖ్య అతి థిగా హాజరై, జగద్ధాత్రి సీరియల్ టీమ్ హరితకు క్రికెట్ బ్యాట్ను బహుకరించి సన్మానించింది. డ్రామా జూనియర్స్ పిల్లలు ఆకట్టుకునే స్కిట్లతో చేసిన అల్లరి అందరినీ కడుపుబ్బా నవ్వించింది. మళ్లీ టీవీలో ఈ ఆదివారం మధ్యాహ్నం 1:30 గంటలకు ప్రసారం కావడంపై తెలుగు ప్రేక్షకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.




# ఈ- పంట వివరాలను తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్‌శర్మ



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలంలో ఖరీఫ్ 2024 సీజన్ లో నమోదు అయిన ఈ-పంట వివరాలను జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసినట్లు వ్యవసాయ అధికారులు తెలియజేశారు. ఈ-పంట నమోదు పై సూపర్ చెక్ చేయడం జరిగింది. జిల్లా జాయింట్ కలెక్టర్ శింగనమల మండలంలోని శింగనమల రెవెన్యూ గ్రామంలో 425/9 సర్వే నెంబర్ లోని మామిడి తోటలను, సోదనపల్లి రెవెన్యూ గ్రామంలోని 268/2, 289-2 వరి పంటలను, కల్లుమడి గ్రామంలో వరి పొలాలను తనీఖీ చేయడం జరిగింది. పంటలను సాగు చేసిన రైతులతో వారు సాగు చేసిన పంటల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో గుత్తి సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకట రాముడు, తహసీల్దార్ బ్రహ్మయ్య,మండల వ్యవసాయ అధికారి అన్వేష్ కుమార్ , హార్టికల్చర్ అధికారిణి శైలజా, రెవెన్యూ అధికారులు,వ్యవసాయశాఖ అధికారులు,సచివాలయ సిబ్బంది, రైతుభరోసా కేంద్రాల సిబ్బంది, సర్వేయర్ లు పాల్గొన్నారు.

# 7 నుంచి ఆర్టీసీ బస్సు పాసులు పంపిణీ

పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: ఆర్టీసీ బస్సు పాసులు పొంద కోరే ప్రయాణికులు ,విద్యార్థులు ఈనెల 7 నుంచి బస్సు పాసులు ఇవ్వబడుతుందని జిల్లా రవాణా శాఖ కార్యాలయం తెలిపింది. శుక్రవారం జిల్లా ఆర్టీసీ రవాణా శాఖ కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేస్తూ, 7 నుంచి ప్రయాణికులు విద్యార్థులు బస్సు పాసులు ఆర్టీసీ కౌంటర్ లో యధాతథం గా మంజూరు చేయబడతాయని తెలిపారు

# ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మను కలసిన నూతన ఎంపీడీవో

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురము రూరల్ మండల నూతన ఎంపీడీవోగా శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన దివాకర్‌బాబు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మను ఆమె నివాసంలో పుష్పగుచ్ఛాలు అందచేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంపీడీవోతో పాటు ఈవోఆర్డీగా బాధ్యతలు స్వీకరించిన వెంకటనాయుడు, నూతన పంచాయితీ కార్యదర్శులు కూడా ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మను మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. మండల అభివృద్ధికి అధికారులతో సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే అధికారులకు తెలియజేశారు.



# తరిమెల గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్

## – సచివాలయం ద్వారా ప్రజలకు సకాలంలో సేవలను అందించండి

**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలంలోని తరిమెల గ్రామ సచివాలయాన్ని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ తనిఖీ చేశారు. సచివాలయం ద్వారా అందిస్తున్న సేవలను ప్రజలకు సకాలం లో అందించాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది అందరూ సచివాలయ పరిసర ప్రాంతాలను, కార్యాలయాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సచివాలయ సిబ్బంది అందరూ నిర్ణీత సమయంలో కార్యాలయము నకు హాజరుకావాలన్నారు. తమకు వచ్చిన వినతులను , సచివాల యం ద్వారా అందించబడుతున్న సర్టిఫికెట్లు, ఇతర సేవలను ప్రజలకు సకాలంలో అందజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ బ్రహ్మయ్య, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



# అరుణాచలంలో అనంతవాసులచే అరుణాచలేశ్వరునికి నృత్య నీరాజనం

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అరుణాచలం లో సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో అనంతపురం మరియు ధర్మవరం కు చెందినా మానస నృత్య కళా నిలయం వారి సహకారంతో 50 మంది కళాకారులచే అరుణాచలేస్వారునికి నృత్య నీరాజనం కార్యక్రమం నిర్వహించారు.

ఈ దినం తెల్లవారు జమున 4గం.లకు దాదాపు 50 మంది కళాకారులచే కూచిపూడి నృత్యం,కోలాటం చేస్తూ దాదాపు 14 కి.లో మీటర్లు అరుణాచల గిరి ప్రదక్షణ దేశం లోనే మొట్ట మొదటి సారిగా ఇంత పెద్ద ఎత్తున నృత్యం చేస్తూ గిరి ప్రదక్షణ చేయడం ఒక అద్భుత ఘట్టం అని మార్గ మధ్యం లో అవధూత టోపీ అమ్మ మరియు కొందరు అవధుతలు కళాకారులకు ఆశీర్వచనం చేసారని సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయి కుమార్ తెలిపారు. ఉదయం ఈ కార్యక్రమం ప్రారంభం లో అరునచాలేస్వరుని దేవాలయం రాజగోపురం నుండి ప్రారంభమై గిరి ప్రదక్షణ లో దాదాపు 8



లింగాలను దర్శనం చేసుకుంటూ ప్రతి చోట పూజలు నిర్వహిస్తూ నిర్విగ్నంగా ఉదయం 4గం.లకు ప్రారంభమై మధ్యాహ్నం 12గం.లకు దాదాపు 8గం.ల సేపు నృత్య ప్రదర్శన జరిగి పూర్తయింది. ప్రదర్శన పూర్తైన తర్వాత అరునచాలేస్వరునికి మంగళ హారతి ఇచ్చి పాల్గొన్న కళాకారులకు విశ్రాంత ఐ.ఐ.టి ప్రొఫెసర్ , అరుణాచలకోటి స్తూప ట్రస్ట్ అధ్యక్షుడు డా రామచంద్ర రావు చేతుల మీద బహుమతులు అందచేసారు. ఈ కార్యక్రమం లో సాయి ట్రస్ట్ సభ్యులు, మానస నృత్య కళా నిలయం సభ్యులు, రంగస్థల వివిధ వృత్తి కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆనంద్, మరియు వారి బృందం, రుద్రాక్ష స్వామి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించండి

## – కలెక్టర్, ఎస్పీని కోరిన ఏపీయూడబ్ల్యూజే నాయకులు

**హిందూపురం మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా ఏపీయూడబ్ల్యూజే నూతన జిల్లా కమిటీ శుక్రవారం జిల్లా కేంద్రమైన పుట్టపర్తి పట్టణంలో జిల్లా కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి హిందూపురం ఏపీయుబ్ల్యూజే జిల్లా కమిటీ సభ్యులు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ విస్తరణకు విధి విధానాలను కులంకషంగా చర్చించుకోవడం జరిగింది. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికై జిల్లా కలెక్టర్, ఎస్పీ లను కలవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ హిందూపురం జర్నలిస్టులు ఇంటి పట్టాల విషయమై స్వయంగా ఆయనే చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ సమస్య నా దృష్టిలో ఉందంటూ కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.త్వరలో ప్రభుత్వ జీవో ప్రకారం హిందూపురం జర్నలిస్టులకు ఇంటి పట్టాలను మంజూరు చేస్తాం అని తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ రత్న ను





మర్యాదపూర్వకంగా కలిసి హిందూపురం జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని విన్నవించడం జరిగింది.ఎస్పి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫ్రెండ్లీ పోలీస్ అండ్ ప్రెస్ గా ప్రజా సమస్యల పరిష్కారానికి అందరం కృషి చేద్దామని ఎస్పీ తెలియజేయడం జరిగింది. అదేవిధంగా శ్రీ భగవాన్ సత్యసాయి బాబా ట్రష్టి చైర్మన్ రత్నాకర్ ని మర్యాదపూర్వకంగా కలిసి జర్నలిస్టుల సంక్షేమానికి సహకరించాలని కోరడంతో జర్నలిస్టుల హౌసింగ్ స్కీమ్ కు సంబంధించి శ్రీ సత్యసాయిబాబా ట్రస్ట్ ద్వారా జర్నలిస్టుల ఇంటి నిర్మాణానికి సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే సత్యసాయి జిల్లా అధ్యక్షుడు పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు జీవన్ గణేష్, (హిందూపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు) ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, జర్నలిస్టులు టీవీ9 చంద్ర, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# 30వ వార్డులో గ్యాంగ్ వర్క్



**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణం 30 వార్డ్ లో మున్సిపాలిటీ పారిశుద్ధ కార్మికులతో శుక్రవారం గ్యాంగ్ వర్క్ చేయించారు . వార్డులో తిరుగుతూ నీళ్ళు నిల్వ ఉన్నచోట తొలగించడం, రోడ్డును శుభ్రపరచడం, చెత్తను ఎత్తివేయడం లాంటివి వార్డు మొత్తం పరిశీలించి గ్యాంగ్ వర్క్ చేయించారు. ఈ కార్యక్రమంలో 30 వార్డ్ కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున, శానిటరీ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, తాడిపత్రి పట్టణ శానిటరీ సెక్రటరీ, మేస్త్రీలు కలిసి ఈ గ్యాంగ్ వర్క్ చేయించినట్లు తెలిపారు . అలాగే ప్రజలకు ప్లాస్టిక్ వాడకూడదని తెలియజేశారు. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు వివరించారు.

# హౌసింగ్ డీఈ రామమూర్తిని కలిసిన టిడిపి నాయకులు కాయల రమణ యాదవ్

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల నియోజకవర్గ హౌసింగ్ డీఈ రామమూర్తిని హౌసింగ్ ఆఫీస్ నందు టిడిపి నాయకులు కాయల రమణ యాదవ్ మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఫ్లవర్ బొకే అందించి శాలువాతో సన్మానించినట్లు తెలియజేశారు. శింగనమల నియోజకవర్గానికి హౌసింగ్ డీఈగా రామమూర్తి రావడం సంతోషకరమని టిడిపి నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బండిమీదపల్లి కాయల రమణ యాదవ్, చెన్నయ్య, ప్రతాప్, రామన్న, మారుతి, ప్రసాద్, సత్యనారాయణ, వేణు గోపాల్, శివారెడ్డి, తలారి నారాయణస్వామి, గోపాల్ యాదవ్, జయరామ్ యాదవ్, వెంకట రాముడు తదితరులు పాల్గొన్నారు.



# నూతన కదిరి ఆర్డీవోను కలిసిన మానిటరింగ్ కమిటీ సభ్యులు



తనకల్లు, మేజర్ న్యూస్ : కదిరి ఆర్డిఓ వెంకట సన్యాసి శర్మను శుక్రవారం మండల పరిధిలోని గందోడు వారిపల్లికి చెందిన జిల్లాఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, జిల్లా మానవ హక్కుల పరిరక్షణ సంస్థ చైర్మన్ చెరుకూరి గంగుల య్య, మానవ హక్కుల పరిరక్షణ సంస్థ సమస్త జిల్లా జనరల్ సెక్రెటరీ కోటకొండ కిష్టప్ప మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపుతూ దృశ్యాల పూల మాలతో సన్మానించారు. అనంతరం తనకల్లు మండలంలో తండాలు ఎస్సీ కాలనీలు ఎక్కువగా ఉన్నా యని, వాటిలో భూ సమస్యలు చాలాసార్లు రెవెన్యూ సిబ్బంది డిష్ టీవీ తీసుకెళ్లామని కానీ వాటిని గా పరిష్కారం చూపలేదని ఆయనకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిష్టప్ప , లక్ష్మీనారాయణ, క్రిస్టప్ప తదితరులు పాల్గొన్నారు.

# సమీర్ ఖాన్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే కందికుంట

కదిరి, మేజర్ న్యూస్ : కదిరి పట్టణానికి చెందిన వైసిపి నాయకుడు సాదత్ అలీ ఖాన్ సోదరుడు సమీర్ ఖాన్ శుక్రవారం తెల్లవారు జామున కారులో బెంగళూరు నుంచి కదిరికి వస్తుం డగా .. నల్లమాడ మండలం పులగంపల్లి వద్ద ఎదురుగా వస్తున్న లారీ ఢీకొనడం జరిగింది. తెలుసుకున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ వెంటనే కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని గాయపడిన సమీర్ ను పరామర్శించారు. అనంతరం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ వైద్యులచే ప్రత్యేకంగా చికిత్సలని అందింప చేశారు డాక్టర్ల తో మాట్లాడి మెరుగైన చికిత్స కోసం జిల్లా ఆసుపత్రికి తరలించేలా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలు టిడిపి నాయకులు, వైసీపీ నాయకులు సాదత్ అలీఖాన్, పట్టణ నారాయణ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



# బాడీ షేమింగ్ చేస్తూ వైసిపి ఫేస్బుక్ పోస్టులు...

**- పవన్ కళ్యాణ్ కుమార్తెలను కించపరిచిన వారిపై చర్యలు తీసుకోవాలి..**
**- జనసేన అధ్యక్షులు టీసి వరుణ్ ఆదేశాల మేరకు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్లో వీర మహిళల ఫిర్యాదు..**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** సనాతన ధర్మ పరిరక్షణ కోసం జనసేన అధ్యక్షులు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష విరమణలో భాగంగా తిరుమల పర్యటన నేపథ్యంలో తన కుమార్తెలతో కలిసి కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. రాజకీయాలతో ఎలాంటి సంబంధం లేని పవన్ కళ్యాణ్ కుమార్తెల ను వైసీపీకి చెందిన పెద్దిరెడ్డి సుధ రాణి రెడ్డి గారి అమ్మాయి ఫేస్బుక్ అకౌంట్ ద్వారా కించపరుస్తూ బాడీ షేమింగ్ చేస్తూ పోస్టులు పెట్టడాన్ని జనసేన వీర మహిళలు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం జనసేన అనంతపురం జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ ఆదేశాల మేరకు అనంతపురం వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్కు సుధారాణిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ను రాజకీయంగా ఎదుర్కోలేక వైసిపి నేతలు పైశాచిక ఆనందం పొందేందుకు ఆయన కుటుంబ సభ్యుల గురించి వ్యాఖ్యలు చేయడం పరిపాటిగా మారిందన్నారు. అహంకార ధోరణితో ఫేస్బుక్ పోస్టులు పెట్టడం పెద్దిరెడ్డి సుధారాణిపై చర్యలు తీసుకోవాలని వీర మహిళలు డిమాండ్ చేశారు. మరోసారి పవన్



కళ్యాణ్, ఆయన కుమార్తెలు కుటుంబ సభ్యులపై తప్పుడు వ్యాఖ్యలు చేస్తే వైసిపి నేతలకు వీర మహిళలు తగిన గుణపాఠం నేర్పుతారని హెచ్చరించారు. ఈ విషయమై కేసు నమోదు చేసి ఇలాంటి చర్యలు పురావృతం కాకుండా చూసుకుంటామని సర్కిల్ ఇన్స్పెక్టర్ వీర మహిళలకు తెలిపారు. కార్యక్రమంలో జనసేన జిల్లా సహాయ కార్యదర్శి జయమ్మ, వీర మహిళలు అనసూయ, సరిత పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలు సత్వరమే అమలు చేయాలి : సిపిఎం

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** గత ఎన్నికల సమ యంలో కూటమి నాయకులు ప్రజలకు ఇచ్చిన హామీలను సత్వరమే అమలు చేయాలని, ఉచిత ఇసుక విధానాన్ని పారదర్శకంగా అందు బాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సిపిఎం నాయకులు కోరారు, రాష్ట్ర సిపిఎం నాయకుల పిలుపు మేరకు చేపట్టిన ఆందోళన కార్యక్ర మంలో భాగంగా శుక్రవారం సిపిఎం నాయకులు స్థానిక విద్యుత్ సబ్స్టేషన్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, ఆపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కన్వీనర్ ఆటో పెద్దన్న మాట్లా డుతూ ఎన్నికల సమయంలో కూటమి నాయకులు ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలని, ఉచిత ఇసుక విధా నాన్ని సక్రమంగా సత్వరమే పారద ర్శకంగా చేపట్టాల న్నారు. ప్రతి నియో జకవర్గంలో ఇసుక రీచు, స్టాక్ పాయిం ట్లను ఏర్పాటు చేసి ప్రజలకు




అవసరమైన మేర ఇసుకను ఉచితంగా అందివ్వా లన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలలో అమ్మకు వంద నం, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ప్రతి ఇంటికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం, నిరుద్యోగ భృతి, మహిళలకు 1500 రూపాయల ఆర్థిక సాయం, రైతు లకు 20,000 పెట్టుబడి సాయం తక్షణమే అందించాలన్నారు. అలాగే ఎన్నికల సమయంలో పరిశ్రమల ఏర్పాటు, ఉద్యోగాల భర్తీ, యువతి యువ కులకు ఉపాధి శిక్షణ వంటి పథకాలు ప్రకటించడం జరిగిందని వాటిని తక్షణమే అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటి యు కార్యదర్శి వెంకటేష్, ఆవాజ్ కమిటీ మండల కార్యదర్శి బాబ జాన్, వెంకట్ నారాయణ, పోతులయ్య, నౌషాద్, బాబా ఫక్రుద్దీన్, బాబు, ముత్తు లు పాల్గొన్నారు.

## వైభవంగా విజయదశమి శరన్నవరాత్రుల ఉత్సవాలు



హిందూపురం మేజర్ న్యూస్: విజయదశమి శరన్నవరాత్రుల్లో భాగంగా హిందూ పురం పట్టణంలోని త్యాగరానగర్ లో శ్రీ మహా దుర్గా సేవ మండలి ఆధ్వర్యంలో అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. శరన్నవరా త్రుల్లో రెండవ రోజైనా శుక్రవారం అమ్మవా రికి భక్తిశ్రద్ధలతో వేదమంత్రాలతో వైభవంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ తొమ్మిది రోజులపాటు దేవీ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, సాంస్కృతిక కార్యక్రమాలతో ఘనంగా నిర్వహిస్తున్నామనీ, ప్రతిరోజు భక్తాదులు అమ్మవారి దర్శనం చేసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అనిల్, ప్రదీప్, అశోక్, శంకర్, కిషోర్, తేజ, సాయి చరణ్, రాజేష్, సాయి కీర్తి, అజయ్, విష్ణు, బాలాజీ, వినయ్, పవన్, మోహన్, ఉదయ్, సాయి, మురళి అదేవిధంగా భక్తాదులు పాల్గొన్నారు.

## కర్నూల్ క్రికెట్ ట్రఫ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కందికుంట

**కదిరి, మేజర్ న్యూస్ :** పట్టణ సమీపంలోని తుమ్మల రోడ్డు బైపాస్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన కర్నూల్ క్రికెట్ ట్రఫ్ ను ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కాగా ఇటీవల కాలంలో కదిరి పట్టణం బాగా అభివృద్ధి చెందడం జరుగుతోందని, అందుకు అనుగుణం గానే ఇలాంటి సెంటర్లు ఏర్పాటు చేయడం నిర్వాహకులను ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అభినందించారు. పట్టణం మరింత శరవేగంగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు తయారు చేసి అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో నిర్వాహదినోత్సవ పాటు మహిళా నాయకురాలు పర్వీన్ బాలు, కౌన్సిలర్ ఫయాజ్, ఎం ఎన్ ఖతాబ్, నాయకులు పాల్గొన్నారు.





## అట్టహాసంగా భాష్యం విద్యాసంస్థల ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నీ..

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** అనంతపురం నగరం భాష్యం విద్యాసంస్థల భాష్యం ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఆర్ట్స్ కళాశాల జువాలజీ లెక్చరర్ జి ఎల్ ఎన్ ప్రసాద్, అనిల్ కుమార్ డి.ఎస్.డి.ఓ పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించి భాష్యం విద్యాసంస్థలు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం తమకు చాలా సంతోషమని, విద్యార్థులకు ఏది అవసరము భాష్యం కు తెలిసినంతగా మరెవ్వరికీ తెలియదని కొనియాడారు. భాష్యం ప్రీమియర్ లీగ్ లో విద్యార్థులు ఎంతో ఉల్లాసంగా పాల్గొని క్రికెట్ మ్యాచ్ ను ఆడారు.పిల్లలకు చదువుతోపాటు వాళ్లకి క్రీడల్లో కూడా ప్రోత్సహిస్తున్నందుకు భాష్యం విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణ, డైరెక్టర్ హనుమంతు రావు, అనిల్ కి, రవివర్మ బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ బాల కృష్ణ , ప్రణీత సిబ్బంది పాల్గొన్నారు.

## ఏబీవీపీ ప్రాంత సభ్యుడిగా ఎం.హరిప్రసాద్‌నాయక్..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఏబీవీపీ ప్రాంత సభ్యుడిగా అనంతపురం కు చెందిన ఎం.హరి ప్రసాద్ నాయక్ ను అక్టోబర్ 1,2 వ తేదీలో విజయనగరంలో జరిగిన జనజాతి విద్యార్థుల సమ్మేళనంలో ఎంపిక చేశారు. అదేవిధంగా హరి నాయక్ మాట్లాడుతూ విద్యార్థుల విద్యారంగంలోని సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని హరి నాయక్ అన్నారు.



## ఎంపీడీవోకు శుభాకాంక్షలు తెలిపిన పంచాయితీ కార్యదర్శి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంత పుర ము రూరల్ మండల ఎంపీ డీవోగా బాధ్యతలు స్వీకరిం చిన దివాకర్‌బాబును కక్కల పల్లి, కురుగుంట గ్రామ పంచాయతీల కార్యదర్శి హిదయతుల్లా శుక్రవారం పుష్పగు చ్చాలు అందచేసి శు భాకాంక్షలు తెలియజేశా రు. నూతన ఎంపీడీవో సహకా రంతో తన పంచాయితీ పరిధిలోని గ్రామాలను, కాలనీలను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని పంచాయితీ కార్యదర్శి హిదయతుల్లా తెలిపారు.



## గర్భిణులకు పౌష్టికాహారం ఏర్పాటు

హిందూపురం మేజర్ న్యూస్:-లేపాక్షి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి శుక్రవారం జరిగే వైద్య పరీక్షలకు విచ్చేసిన గర్భిణీ మహిళలకు రమామణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో,లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్ దాదాపు 75 మంది మహిళలకు ఉచిత%శీ%గా పౌష్టికాహారం ఏర్పాటు చేయడం జరిగింది.కరణం రమానందన్ వారి తల్లి పేరు మీద అనేక సేవా కార్యక్రమాలలో భాగంగా ప్రతి వారం గర్భిణీల కు భోజనం ఉచితంగా అందజేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా గర్భిణీ మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. శరన్నవరాత్రులు సందర్భంగా ఆలయ చైర్మన్ రమానందన్ అయన కుటుంబనికి దుర్గాదేవి అమ్మ వారి ఆశీస్సులు ఉండాలని వారు వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర డాక్టర్లు, వైద్య సిబ్బంది, గర్భిణీలు, తదితరులు పాల్గొన్నారు.



# తపాలా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని నిరసన

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** హిందూపురం డివిజన్ పరిధిలోని తపాలా ఉద్యోగులు శుక్రవారం సహాయ నిరాకరణ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమాన్ని గురు ,శుక్ర, శని మూడు రోజులు పాటు తమ విధులను బహిష్కరించి సబ్ పోస్ట్ ఆఫీస్ లయందు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. గ్రామ డాక్ సేవక్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆయా కార్యాలయాల పరిధిలో ఈ నిరసన కార్యక్రమాలను చేపట్టినట్టు తెలిపారు .ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్రామీణ తపాలా ఉద్యోగుల పట్ల అనుచరిస్తున్న నిరంకుశ ధోరణిని వారు ఎండగట్టారు. కేంద్ర ప్రభుత్వం తపాలా శాఖను ప్రైవేటుపరం చేయడానికి సన్నాహాలు చేస్తుందని, ఇందులో భాగంగానే గ్రామీణ తపాలా ఉద్యోగుల పట్ల అనుచిరిస్తున్న విధానాలతో గ్రామీణ తపాల ఉద్యోగులు బెంబేలెత్తిపోతున్నారని టార్గెట్ల రూపంలో తమను వేధిస్తున్నారని వారు వాపోయారు. అందుకోసం మూడు రోజులు పాటు విధులు బహిష్కరించి నిరసన కార్యక్రమం చేపట్టి తమ డిమాండ్లను తీర్చాలని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తున్నామని తెలిపారు.ఇందులో భాగంగా



పుట్టపర్తి ,కొత్తచెరువు, గోరంట్ల, సబ్ ఆఫీసుల ముందు ఏఐ జిడిఎస్ యూనియన్ నాయకులు ఆధ్వర్యంలో నిరసనలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు అసిస్టెంట్ సెక్రటరీ ఏ లక్ష్మీరాం నాయక్ ,శోభన్ బాబు ,వెంకటేశ్వర్లు, చంద్రబాబు, శివా నాయక్, గణేష్, భాస్కర్ ,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు కౌకుంట్ల రవిని సత్కరించిన ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు

**ఉరవకొండ మేజర్ న్యూస్:**జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా ఎంపికైన కోకుంట్ల రవిని ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. శుక్రవారం స్థానిక రోడ్లు భవనాల అతిథి గృహం వద్ద విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కౌకుంట్ల రవికి సన్మాన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం రాజు అధ్యక్షత వహించారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మల్లప్ప, ఆమిద్యాల సర్పంచ్ శ్రీరాములు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా ఎన్నికైన కౌకుంట్ల రవిని శాలువతో పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. జిల్లావ్యాప్తంగా దళిత గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించే దిశగా తన వంతు కృషి చేస్తానని మానిటరింగ్ కమిటీ సభ్యులు కౌకుంట్ల రవి తెలిపారు. అదేవిధంగా



ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వెలిగొండ ఓబయ్యను దళిత నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ శివశంకర్, కోనాపురం ఎర్రి స్వామి, ఎమ్మార్పీఎస్ ఉరవకొండ తాలూకా అధ్యక్షులు రాంపురం చెన్నప్ప, కౌకుంట్ల సురేష్, ఎర్రి స్వామి, ఓబులేసు, నారాయణస్వామి, రాకెట్ల శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్న్‌షిప్ వల్ల విద్యార్థులకు వర్కింగ్ స్కిల్స్ పెంపొందింపు

గార్లదిన్నె మేజర్ న్యూస్ : అదర్శ పాఠశాలలో విద్యార్థులు చేస్తున్న ఇంటర్న్ షిప్ ప్రోగ్రామ్ ను ఎస్ఎస్సి జిసిడిఓ వాణి శుక్రవారం విజిట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు ఇంటర్న్ షిప్ వర్కింగ్ చేస్తున్న ప్రాంతాలను సందర్శించడం జరిగింది. ఇందులో భాగంగా జి సిడిఓ యునియ్ బ్యాంక్ మేనేజర్ లోహిత్ రెడ్డి తో మరియు విద్యార్థులతో ఒకేషనల్ ఇంటర్న్ షిప్ గురుంచి మాట్లాడుతూ... ఐ టి ఎస్(కంప్యూటర్స్ కోర్సు )విద్యార్థులు కు ఈ ఇంటర్న్ షిప్ వల్ల వర్కింగ్ స్కిల్స్ పెంచు కోవచ్చు భవిష్యత్తులో వున్నత విద్యకు దోహదపడుతుంది అని తెలియ చేశారు మరియు జి సి డి ఓ మోడల్ స్కూల్ కంప్యూటర్ ఒకేషనల్ ట్రైనర్ మాష్టర్ నిరంజన్ రెడ్డి ని విద్యార్థులకు ఎటువంటి సమస్యలు రాకుండా చూడాలి అని, విద్యార్థులకు టైం కి వచ్చి వర్క నేర్చుకొని ఉన్నత స్థాయికి ఎదిగాలని కొనియాడారు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సతీష్ మాట్లాడుతూ విద్యార్థులకు ఈ అవకాశం కల్పించిన ప్రోపరేటర్స్ కి మరియు మేనేజర్లు కి ధన్యవాదాలు తెలియ చేసారు.




# ఉచిత ఇసుక హామీని వెంటనే అమలు చేయాలి




కదిరి,మేజర్ న్యూస్ : గత ఎన్నికల సమయంలో ఇచ్చిన ఉచిత ఇసుక హామీని అమలు చేయాలని కోరుతూ శుక్రవారం సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం తహ సిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయ కులు మాట్లాడుతూ తెలుగుదేశం కూటమి అధికారంలోకి వస్తే రాష్ట్ర ప్రజలందరికీ ఉచిత ఇసుకను అందిస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు అవుతున్న అమలు చేయలేద న్నారు. గత వైసిపి ప్రభుత్వం ఇసుకను ఏ విధంగా అమ్ముకుందో ఈ ప్రభుత్వం కూడా అదే పద్ధతిలో ప్రజల నుండి డబ్బులు వసూ లు చేస్తూ ఉచితం అనే మాటను అటకె క్కించిందని విమర్శిం చారు. ఇంకోవైపు సూపర్ సిక్స్ పథ కాలకు కూడా ముహూర్తాలు నిర్ణయించడం తప్పా ఆచరణలో అడుగులు వేయలేదన్నారు. ప్రస్తు తం ఇసుక లభించక భవన నిర్మాణ కార్మికులు పనులు లేక ఇబ్బందులు పడుతున్నారని, అదే విధంగా చిన్న మధ్య తరగతి ప్రజలు ఇళ్ల నిర్మాణాలను ఆపేసా రన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఉచి త హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బడా. సుబ్బిరెడ్డి, పట్టణ కార్యదర్శి జి.ఎల్. నరసింహులు తో పాటు నాయకులు జగన్మోహన్, బాబ్జాన్, రామ్మోహన్, ముస్తాక్, తాజుద్దీన్, తిరుపాల్, శివ, ఆంజనేయులు, రఫీ, శాంతిబాయి, మున్ని, అమ్మజాన్, అమరావతి, రమ ణమ్మ, జయశ్రీ పాల్గొన్నారు.



# మహిళా సంఘాల సభ్యులను వేధించడం తగదు

## - రూరల్ పోలీస్ స్టేషన్ ఎదుట మహిళల నిరసన

**కదిరి రూరల్, మేజర్ న్యూస్ :** కదిరి రూరల్ మండలంలోని ముత్యాల చెరువు ఆంజనేయ గ్రామ ఐక్య సంఘం సభ్యులు శుక్రవారం కదిరి రూరల్ పోలీస్ స్టేషన్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. మహిళా సంఘాల సభ్యులు మాట్లాడుతూ ఆంజనేయ గ్రామైక్య సంఘం లో దాదాపు 200 మంది మహిళలు ఉన్నారని తెలిపారు. ఈ సంఘానికి వివో లీడర్ గా షరీఫా కొనసాగు తున్నట్లు వివరించారు. అయితే ఏపీఎం శారద, టిసి నరసింహులు ఆమెను వివో లీడర్ నుంచి తొలగించాలని చూస్తున్నారని వాపోయారు. వెంటనే సంఘానికి సంబంధించిన బుక్స్ అందించాలని ఏపీఎం వేధిస్తోందని వారు ఆరోపించారు. తమ అందరికీ ప్రస్తుతం ఉన్న వివో లీడర్ షరీఫా నే కొనసాగాలని, ఈ వేధింపులు ఇక ఆపాలని వారు పోలీసులకు విన్నవించారు. మహిళా సంఘాల మహిళల విన్నపం మేరకు విచారించి తగు చర్యలు తీసుకుంటామని సీఐ నాగేంద్ర మహిళలకు నచ్చచెప్పారు.

# ఏపీఎస్ ఆర్టీసీలో నూతన ట్రాఫిక్ ఇన్చార్జ్‌కు ఘన స్వాగతం



**హిందూపురం మేజర్ న్యూస్ :** నూతనంగా ఏ.పీ.ఎస్.ఆర్టీసీ. కదిరి డిపో నుండి బదిలీ అయ్యి ,హిందూపురం డిపోకు ట్రాఫిక్ ఇన్చార్జి గా వచ్చిన డి.వి .నారాయణను నేషనల్ మజ్దూర్ యూనియన్ అసోసి యేషన్, హిందూపురం డిపో కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా పూలమాలతో సత్కరించి స్వాగ తం పలికారు. ఈ సందర్భంగా కమిటీ నాయకులు మాట్లాడుతూ డి.వి నారాయణ కండక్టర్ నుండి ప్రమోషన్ తీసుకుని ట్రాఫిక్ ఇంచార్జి వరకు ఎదిగారని వ్యక్తి అని కొనియాడారు.కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో తగిన చొరవ చూపిస్తారని, హిందూపురం డిపో నందు కార్మికులు ఎదుర్కొంటున్న చిన్న చిన్న సమస్యలను పరిష్కరించి, డిపోలోని అన్ని రూట్ల లో బస్సులు సక్రమంగా తిరిగేటట్లు చర్యలు తీసుకోవాలని, యూనియన్ నాయకులు ట్రాఫిక్ ఇంచార్జ్ ను కోరారు . ఈ సందర్భంగా డివి నారాయణ మాట్లాడుతూ హిందూపురం డిపోలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో కార్యదర్శి రంగనాథ్, రాజారెడ్డి, టీఎస్ నాథ్ ,కిరణ్ వలి సాబ్, విజయ లక్ష్మి, కుమార్ ,అశ్వర్థ ,ఆంజన రెడ్డి, మారెప్ప, తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్ఎన్ఎల్ సిగ్నల్ సమస్యను పరిష్కరించండి

## - ఏజీఎంను విన్నవించిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల

మడకశిర,మేజర్ న్యూస్:నియోజక వర్గ వ్యాప్తంగా ఉన్న గ్రామాలలో ఉన్న బీఎస్ఎన్ఎల్ సిగ్నల్ సమస్యను పరిష్కరించాలని ఏజిఎం ను మాజీ ఎమ్మెల్సీ గుండు మల కోరారు.అనంతపురం పట్టణం లోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో ఎజిఎంను శుక్రవారం ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు.కార్యక్రమం లో భాగంగా ఆయన మాట్లాడుతూ,నియోజక వర్గంలోని సుమారు 80 గ్రామాల్లో బీఎస్ఎన్ఎల్ సిగ్నల్ సమస్య తలెత్తిందని, సిగ్నల్ సమస్య ద్వారా ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు.ప్రజలకు అనుగుణంగా సమస్యను వెంటనే పరిష్కరించాలని ఏజీఎంను గుండుమల కోరగా, ఆయన సానుకూలంగా స్పందించి, నియోజకవర్గంలో బిఎస్ఎన్ఎల్ సమస్య త్వరలోనే పరిష్కరిస్తామని ఏజిఎం తెలిపారు..ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మనోహర్, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, మీడియా కో ఆర్డినేటర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# కిమ్స్ హాస్పిటల్స్‌లో 25 కొత్త రోబోటిక్ సర్జరీ ప్రోగ్రాంలు..

- ఇన్ట్యూటివ్ తో అవగాహన ఒప్పందంపై సంతకం చేసిన కిమ్స్ హాస్పిటల్స్..
- టైర్ 2, 3 నగరాల్లో యాక్సెసిబిలిటీని విస్తరిస్తూ నిర్వహణ.. - అనంతలో అత్యాధునిక వైద్య సదుపాయాలు..

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** భారతదేశంలోని ప్రముఖ కార్పొరేట్ హెల్త్‌కేర్ గ్రూపులలో ఒకటైన కృష్ణా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (కిమ్స్) హాస్పిటల్స్, మినిమల్లీ ఇన్వాసివ్ కేర్‌లో ప్రపంచ సాంకేతిక అగ్రగామి మరియు రోబోటిక్ సహాయక శస్త్రచికిత్స కి మార్గదర్శకుడు అయిన ఇన్ట్యూటివ్‌తో అవగాహన ఒప్పందం (ఎంఓయు)పై సంతకం చేసుకుంది. ఈ సహకారం ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణలలో డా విన్సీ రోబోటిక్- సహాయక శస్త్రచికిత్సా వ్యవస్థలను కలిగి ఉన్న 25 రోబోటిక్ సర్జరీ ప్రోగ్రామ్‌లను ఏర్పాటు చేస్తుంది, ఇది టైర్ 2, టైర్ 3 నగరాల్లో అధునాతన మినిమల్లీ ఇన్వాసివ్ సర్జికల్ కేర్‌కు యాక్సెస్‌ను విస్తరించడంపై దృష్టి పెడుతుంది. డా విన్సీ వ్యవస్థలు ఆంధ్రప్రదేశ్‌లో అనంతపురం, విశాఖపట్నం, శ్రీకాకుళం, రాజమండ్రి, ఒంగోలు, కర్నూలు, నెల్లూరు, తెలంగాణలోని సికింద్రాబాద్, బేగంపేట, కొండాపూర్ గచ్చిబౌలి, మహారాష్ట్రలోని నాగ్‌పూర్, నాసిక్, థానే, కర్ణాటకలోని బెంగళూరు కేరళ లోని కన్నూరుతో సహా కీలకమైన నగరాల్లో డావిన్సీ వ్యవస్థలు అందుబాటులోకి తీసుకురానున్నారు.




రోబోటిక్ సర్జరీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ బెంగుళూరులోని కిమ్స్-పీఈఎస్ హాస్పిటల్ వేదికగా కార్యకలాపాలు నిర్వహించనుంది భారతదేశంలోని అన్ని కిమ్స్ శాఖలకు విభిన్న స్పెషాలిటీలలో అన్ని రోబోటిక్ సర్జరీల కోసం శిక్షణను అందించనుందని కిమ్స్ హాస్పిటల్స్ ఛైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బొల్లినేని భాస్కర్ రావు తెలిపారు.



# ఎంపీడీవో రవి ప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలిపిన సచివాలయ సిబ్బంది..

ఉరవకొండ మేజర్ న్యూస్ : కొత్తగా బాధ్యతలు తీసుకున్న ఉరవకొండ ఎంపీడీవో బి.వి రవి ప్రసాద్ కు సచివాలయ డిజిటల్ సహాయకులు శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం కొత్తగా బాధ్యతలు తీసుకున్న ఎంపీడీవో రవి ప్రసాద్ ను డిజిటల్ సహాయకులు అహ్మద్, విజయ్, ఓం ప్రకాష్, నూర్ భాష, తేజేష్, నూర్ మొహమ్మద్, శ్రీకాంత్, మహబూబ్ బాషా, సచివాలయ కార్యదర్శి ఆశిర్ బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. మండలంలోని పలు సచివాలయాల వివరాలను ఎంపీడీవో రవి ప్రసాద్ డిజిటల్ సహాయకులను అడిగి తెలుసుకున్నారు. సచివాలయ సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేయాలని ఎంపీడీవో సూచించారు.

# నల్లమాడలో నకిలీ కరెన్సీ హల్ చల్

- అమాయకుల టార్గెట్

**నల్లమాడ, మేజర్ న్యూస్:** మండలంలో నకిలీ కరెన్సీ నోట్ల చలామణి మారు తుంది. అమాయక ప్రజలకు ఈ నోట్ల కట్టబెట్టి మార్పుడి చేస్తున్నారు. ఆర్టీసీ బస్సులను దుకాణాలు వైన్ షాపులకు అమాయక ప్రజల ద్వారా ఈ నోట్లనుపంపించి చలామణి చేస్తున్నారా అన్న సందేహాలు వ్యక్త మవుతున్నాయి. గురువారం పుట్టపర్తి డిపోకు చెందిన ఆర్టీసీ కండక్టర్ కి ఓ అమా యక ప్యాసింజర్ ఈ నకిలీ నోటు ఇచ్చి టికెట్ ఇవ్వాలని అడ గడంతో వంద నోటు తీసుకుని టికెట్ ఇచ్చి ఆ ప్యాసింజర్ దిగిన అనంతరం ఈ వంద నోటును చూసు కోవడం జరిగిందని, అయితే అది నకిలీ ది కావడంతో కావడంతో కండక్టర్ చేసేది లేక మిన్న కుండిపోయాడు. పది రోజుల క్రితం ఓ ఉపాధ్యాయుడికి ఓ మందుల దుకాణ యజమాని ఐదు వందల రూపాయలు నోటును ఇవ్వడంతో ఆ ఉపాధ్యాయుడు నిత్యవసర వస్తువులు కొనుక్కోవడం తో ఆ నోటు ఆ దుకాణ యజమానికి ఇవ్వ డంతో పరిశీలించి నకిలీ నోటనే విషయం తెలియజేయడంతో ఆ




నోట్లు తీసుకుని నోటు ఇచ్చిన మందుల షాప్ యజమాని వద్దకు వెళ్లి తిరిగి దీనికి ఇవ్వడం జరిగింది. నకిలీ నోట్ల వ్యవహారం పై చర్యలు తీసుకొని అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.